## రాజీమార్గమే రాజమార్గం

హుస్నాబాద్ జూనియర్ సివిల్ జడ్జి రేవతి


మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి రేవతి

**హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** రాజీమార్గమే రాజమార్గం అని, కక్షి దారులు చిన్నచిన్న తగా దాలపై పంతాలకు పోకుండా రాజీమార్గమే రాజమార్గమని హుస్నాబాద్ జూనియర్ సివిల్‌జడ్జి రేవతి అన్నారు. ఆది వారం రోజున పట్టణంలోని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ కోర్టు కార్యాలయంలో హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, బెజ్జంకి మండలాలకు సంబందించిన మండల న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం 34 కేసులు పరిష్కరించినట్లు వివరించారు. కక్షి దారులు సివిల్ కేసులు, ఎక్సైజ్ సంబంధిత కేసులు శాంతి మార్గంలో పరిష్కారం చేసుకోవాలని అందుకు పోలీస్ శాఖ,ఎక్సైజ్ శాఖ, న్యాయవాదుల సహాయం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు యాల్లా శ్రీనివాస్ రెడ్డి, కన్నోజు రామకృష్ణ, మురళీమోహన్, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## జగత్‌జననికి జన నీరాజనం

**పాపన్నపేట, డిసెంబరు 21 ప్రభాతవార్త:** భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారు తల్లిగా విరాజిల్లుతున్న జగత్‌జననికి సన్నిధి జననీరాజనంగా మారింది. ఆదివారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా మాతను దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు, నిర్వహించి. తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా మంజీరా మడుగులో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించు కునేందుకు క్యూలైన్లలో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ అధికారులు భక్తులకు ఇబ్బందులు ఎదురవ్వకుండా ఏర్పాట్లు చేశారు. ఏడుపాయలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తమ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.


అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## ముస్తాబైన గ్రామ పంచాయితీలు

## సర్పంచుల ప్రమాణ స్వీకారం నేడే

**సిర్గాపూర్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్‌లుగా ఎన్నికైన సర్పంచ్‌లు ఈ నెల 21న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సర్పంచ్‌ల ప్రమాణ స్వీకరణ కార్యక్రమాన్ని పురస్కరించుకుని పంచాయితీ కార్యాలయాలను రంగు రంగు పూలు, ఆరటి ఆకులతో అందంగా ముస్తాబు చేశారు. మండల పరిధిలోని అంతార్గాంలో రవి పటేల్ (కాంగ్రెస్), చీమలపాడులో శకుంతల (కాంగ్రెస్), చిన్న ముబారక్‌పూర్‌లో ఎర్రోళ్ల సాయిలు (కాంగ్రెస్), గడ్డిగారం గజ్జాడ నగేష్ (కాంగ్రెస్), గోసాయిపల్లిలో లక్ష్మి (కాంగ్రెస్), జమ్లా తండాలో పార్వతి (కాంగ్రెస్), కడపల్‌లో మల్లగారి విమల (కాంగ్రెస్), పొట్పల్లిలో తుక్కమ్మ (కాంగ్రెస్), సిర్గాపూర్‌లో శ్రీనివాసరావు (కాంగ్రెస్), సుల్తానాబాద్‌లో బుజరం సాయప్ప (కాంగ్రెస్), వాసర్‌లో బిరాదర్ హనుమంతు (కాంగ్రెస్), ముబారక్‌పూర్‌లో పద్మ (బిజెపి), బొక్కన్గాంలో పద్మిని (బిఆర్ఎస్), గౌడగంలో తానాజీ (బిఆర్ఎస్), ఖాజాపూర్‌లో వార్ల రమ్య (బిఆర్ఎస్), పోచపూర్‌లో అబ్బసలి మారుతి (బిఆర్ఎస్), రూప్ల తండాలో శివాజీ (బిఆర్ఎస్), సంగంలో ధర్మానాయక్ (బిఆర్ఎస్), సూర్యా తాండలో సువాలి బాయి (బిఆర్ఎస్), ఉజలంపాడ్‌లో కోతే పద్మజ (బిఆర్ఎస్), లక్ష్మణ్ నాయక్ తండలో దూరీబాయి (ఏకగ్రీవం), గైరాన్ తండా (ఎస్)లో వినోద్ రాథోడ్, గరాన్ తండా (డబ్లు)లో మోహన్ (ఏకగ్రీవం), పత్యా నాయక్ తాండలో గంగూబాయి జాదవ్ (ఏకగ్రీవం), సర్పంచ్ తాండలో మంజుల (ఏకగ్రీవం), కిషన్ నాయక్ తండాలో రాథోడ్ శిరిషా (ఏకగ్రీవం), చందర్ నాయక్ తాండలో రుక్మిణి బాయిలు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

### నాడు భర్త... నేడు భార్య

**పాపన్నపేట, డిసెంబరు 21 ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన స్థానిక సర్పంచు ఎన్నికల్లో భార్యను నాడు భర్తను గ్రామ ప్రజలు ఆదరించి ఆశీర్వదించి వరుసగా సర్పంచ్‌గా గెలిపించారు. పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లి 2019 సర్పంచ్ ఎన్నికల్లో కుమ్మరి జగన్నాథం ఎన్నికయ్యారు.

తాజాగా ఈ నెల 11న జరిగిన ఎన్నికలలో ఆయన భార్య కుమ్మరి పద్మాను ప్రజలు మెజార్టీతో సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. నేడు భార్య కుమ్మరి పద్మను ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.


కొత్తపల్లి గ్రామంలో నాడు భర్త, నేడు భార్య సర్పంచ్‌లకు పదవులు

# కొలువుదీరనున్న నూతన పాలకవర్గాలు

- పాలన పదవి సరే, పైసలెట్లా!?
- ఆలోచనలో ప్రథమ పౌరులు
- కొత్త సర్పంచ్‌లకు సవాల్‌గా మారనున్న సమస్యలు..
- ఆర్థిక సంఘం నిధులు, ప్రభుత్వ సహకారంపైనే ఆశలు

**టేక్మాల్, డిసెంబరు 21 ప్రభాతవార్త:** స్థానిక ఎన్నికలు ముగిసి పోవడంతో కొత్తగా ఎన్నికైన సర్పంచ్లు, వార్డు సభ్యులకు పంచాయతీల్లో సమస్యలు సవాల్గా మారనున్నాయి. సోమవారం టేక్మాల్ మండలంలో అన్ని పంచాయతీల్లో పాలక వర్గాలు ప్రమాణస్వీకారం చేయనున్నాయి. రెండేళ్లుగా పాలకవర్గం లేకపోవటంతో ప్రత్యేకాధికారుల పాలనలో పంచా యతీలు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రధానంగా సిబ్బంది వేతనాలతో పాటు ట్రాక్టర్ నిర్వహణ, కరెంట్ బకాయిలు సర్పంచ్‌కు ఆర్థిక సవాళ్లను విసరనున్నాయి. అలాగే కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాల్సిన పరిస్థితి. ఇక రాష్ట్ర ప్రభుత్వ సహకారం, 15వ ఆర్థిక సంఘం నిధులపైనే కొత్త సర్పంచ్లకు కోటిఆశలు ఉన్నాయి. మరో వైపు గ్రామాల అభివృద్ధి కోసం జేబులనుంచి పెట్టుబడి పెట్టిన పంచాయతీ కార్యదర్శులు తమకు బిల్లుల వచ్చేనా అనే టెన్షన్లో ఉన్నారు. కొత్త సర్పంచ్లకు సవాళ్లు ఎన్నో ఆశలతో సర్పంచ్ పదవిని గెలుకున్న వారికి పంచాయతీల్లో సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. గత రెండేళ్లుగా పాలకవర్గం లేకపోవటంతో పంచాయతీలకు రావాల్సిన నిధులకు బ్రేక్ పడింది. దీంతో పల్లెలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయి. పల్లెలు కొనుగోలు చేసిన చెత్తా ట్రాక్టర్లో కనీసం డిజిల్ పోయించుకోలేని దుస్థితికి ఆర్థిక పరిస్థితి చేరింది. దీనితో పాటు సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల ఏర్పాటు, విద్యుత్ దీపాలు, పారిశుధ్యం నిర్వహణ వంటి పనులతో పాటు ట్రాక్టర్ ఈఎంఐ చెల్లింపులు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, కరెంట్ బిల్లులు, సిబ్బంది వేతనాలు,గ్రామపంచాయతీ కార్యాలయం రేపు కొత్త పాలక వర్గాలు పంచాయతీల్లో సర్పంచ్లు, వార్డు సభ్యులు ఎన్నికల అధికారి




నుంచి సర్పంచ్, వార్డు సభ్యులుగా ఎన్నికైనట్లు ధృవీకరణ పత్రాలు తీసుకున్నప్పటికీ, సర్పంచులందరూ 22వ తేదీ సోమవారం ఉదయం 10.30గంటలకు ప్రమాణస్వీకారం చేసేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. టేక్మాల్ మండలంలోని 29 గ్రామాల పంచాయతీల్లో కొత్త పాలక వర్గాలు కొలువుదీరనున్నాయి. తాగునీటి సరఫరా, కరెంట్ మోటర్ మరమ్మతులు తదితర సమస్యలన్ని కొత్త సర్పంచ్లకు సవాల్‌గా మారనున్నాయి. పారిశుధ్య నిర్వహణ సరిగా లేక పోవటంతో గ్రామాల్లో వ్యాధులు విజృంభిస్తున్నాయి. కొన్ని పంచా యతీల్లో అయితే ట్రాక్టర్‌కిస్తీలు రెండేళ్లుగా చెల్లించటం లేదని తెల్సింది.

15వ ఆర్థిక సంఘం నిధులు, ప్రభుత్వ సహకారంపైనే ఆశలు బిల్లులపై బెంగలో పంచాయతీ కార్యదర్శులు పల్లెల్లో రేపు కొలువుదీరనున్న కొత్త పాలకవర్గాలు రెండేళ్ల తర్వాత పంచాయతీల్లో స్థానిక పాలపదవి వచ్చింది, అభివృద్ధికి నిధులు ఏలా !? ఆలోచనలో పడ్డారు. కొత్త సర్పంచ్‌లకు సవాల్‌గా మారనున్నాయి. అనేక సమస్యలు కొత్త సర్పంచ్లకు స్వాగతం పలికేందుకు సిద్దంగా ఉన్నాయి.15వ ఆర్థిక సంఘం నిధులపైనే ఆశలు గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులే పెద్ద దిక్కుగా మారాయి.రెండేళ్లుగా పంచాయతీలకు పాలక వర్గాలు లేకపోవటంతో 15వ ఆర్థిక సంఘం నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయటం లేదు. ప్రతి గ్రామానికి జనాభా దామాషా ప్రకారం చొప్పున నిధులు రావాల్సి ఉంది. ఉదాహరణకు ఒక గ్రామంలో మూడు వేల జనాభా ఉంటే రూ.27 లక్షల వరకు నిధులు వస్తాయి. 15వ ఆర్థిక సంఘం నిధులు పల్లెలకు రావాల్సి ఉంది. పంచాయతీలో ఉన్న జనాభా ఆధారంగా నిధులు వచ్చే అవకాశం ఉంది. 2026 మార్చి 31నాటికి 15వ ఆర్థిక సంఘం గడువు ముగిసిపోనుంది. ఈ నేపథ్యంలో కొత్త పాలక వర్గాలు రెండేళ్ల నిధులు రావాల్సి ఉంది. అంటే రెండింతల నిధులు వచ్చే అవకాశం ఉండటంతో పల్లెల్లో పేరుకు పోయిన సమస్యల పరిష్కారం దొరుకుతుందనే ఆశతో సర్పంచ్లు ఉన్నారు. 15వ ఆర్థిక సంఘం కేంద్రం నుంచి ఎన్ని నిధులు ఇస్తే రాష్ట్ర ఆర్థిక సంఘం (ఎస్ఎఫ్సీ) ద్వారా అన్ని నిధులను విడుదల చేయాల్సి ఉంటుంది. మొత్తంగా కేంద్రం విడుదల చేసే 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు ఎస్ఎఫ్సీ నిధులు వస్తేనే పల్లెలకు కొత్త వెలుగులు వస్తాయనే ఆశతో సర్పంచ్లు ఉన్నారు. ఇకనైన ప్రభుత్వం స్పందించి గ్రామాభివృద్ధికి సంబంధిత నిధులు మంజూరు చేసి గ్రామాలను ప్రగతి పథంలో ముందుకు నడిపించాల్సిన అవసరం ఎంతైన ఉంది.

### బిల్లులపై బెంగలో పంచాయతీ కార్యదర్శులు

పంచాయతీల్లో రెండేళ్లుగా పాలక వర్గాలు లేక పోవటంతో భారమంతా పంచాయతీ కార్యదర్శులపై పడింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పల్లెలకు నిధులు రాకపోవడంతో నిర్వహణ భారం కార్యదర్శులు ఎదుర్కొన్నారు. చెత్త తీసుకెళ్లే ట్రాక్టర్లో డీజిల్కు కార్యదర్శులు తమ జేబుల నుంచి చెల్లిం చారు. పల్లె ప్రకృతి వనాల నిర్వ హణ, డ్రైనేజీలు, వేతనాలు, పారి శుధ్యం పనులకు సైతం కార్యదర్శులు చెల్లించారు. ఆయా గ్రామాలను బట్టి రూ.లక్ష నుంచి రూ.20లక్షల వరకు అప్పులు చేసి కార్యదర్శులు పెట్టుబడులు పెట్టారు. ప్రస్తుతం కొత్త పాలక వర్గాలు రావడంతో తమ పెట్టుబడి డబ్బులు వచ్చేనా అనే ఆందోళనలో ఉన్నారు. జీతం డబ్బులు పెట్టి జీపీలను నిర్వహిస్తే.. కొత్తవారు ఏం చేస్తారో అనే బెంగలో కార్యదర్శులు ఉన్నారు.

# సర్పంచ్‌లను సన్మానించిన మాజీ మంత్రి చంద్రశేఖర్


సర్పంచ్‌లను సన్మానిస్తున్న మాజీ మంత్రి

**జహీరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్‌లను వార్డు సభ్యులను వార్డు సభ్యులచే ఎన్నికైన ఉప సర్పంచ్‌లను ఆదివారం మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి డాక్టర ఎ చంద్రశేఖర్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువా, పూల మాలలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.


హద్నూర్ సర్పంచ్ ప్రవీణ్‌కుమార్

### సర్పంచ్ ప్రవీణ్‌కుమార్‌ను సన్మానించిన గ్రామ యువకులు

**న్యాల్‌కల్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హద్నూర్ గ్రామ సర్పంచ్‌గా బిఆర్ఎస్ మద్ద తుతో ఎన్నికైన ఎంఆర్ ప్రవీణ్‌కుమార్‌ను ఆదివారం గ్రామ యువకులు శాలువాతో సత్కరించి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో (విద్య, వైద్యం, కనీస సౌకర్యాలు) అభివృద్ధి చేసి మండలానికి అదర్శంగా ఉండాలని యువకులు సర్పంచ్‌కు సూచించారు. కార్యక్రమంలో గ్రామ యువకులు గుమ్మడి శ్రీనివాస్‌రెడ్డి, బోయిని నవీన్‌కుమార్, పట్లోళ్ల నవీన కుమార్, గార్లపల్లి అమన్‌కుమార్, పట్లోళ్ల ప్రవీణ్ కుమార్, డప్పూర్ రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్, మాతంశెట్టి వీరేందర్, చాకలి రవీందర్‌లు ఉన్నారు.

### అందె గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**మిరుదొడ్డి, డిసెంబరు 21,ప్రభాతవార్త :** అందె గ్రామ


గ్రామాభివృద్ధి కమిటీచేత ప్రమాణ స్వీకారం చేయిస్తున్న దృశ్యం

అభివృద్ధికి కృషి చేస్తానని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మండల పరిధిలోని అందె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రామ అభివృద్ధి ట్రస్టు నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ఆదివారం పాల్గొని మాట్లాడారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఎలాంటి రాజకీయాలు చేయకుండా సహకరించాలన్నారు. ట్రస్టుకు వచ్చిన ప్రతి ఒక్క రూపాయి గ్రామాభివృద్ధికి ఉపయోగించాలన్నారు. ట్రస్టు పూర్తి నియమ నిబంధనలు పాటిస్తూ ముందుకు సాగాలన్నారు. అనంతరం ట్రస్టుకు ఆయన రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు బక్కి వెంకటయ్యను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అక్బర్‌పేట సర్పంచ్ మండల కుమార్, అందె గ్రామాభివృద్ధి చైర్మన్ బుర్ర సతీష్, ప్రధాన కార్యదర్శి అందె ప్రవీణ్, ఉపాధ్యక్షులు జక్కుల రాజయ్య, వారాల రాజకుమార్, ఫక్రుద్దీన్, రామ్‌రెడ్డి, లింగం, శివలింగం, శ్రీనివాస్‌రెడ్డి, రమణ,సతీష్, నవీన్, సుమన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### గెలుపొందిన సర్పంచులు బాధ్యత నెరవేర్చాలి

-చంద్రశేఖర్‌రెడ్డి

**మర్కుక్, డిసెంబరు 21 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని వర్ధరాజ్‌పూర్, కాశిరెడ్డిపల్లి, శివారువెంకటాపూర్, నర్సన్నపేట, పాతూరు, కర్కపట్ల గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులుగా గెలుపొందిన వారిని ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీపై నమ్మకంతో గెలిపించిన మీ గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


వర్ధరాజ్‌పూర్ సర్పంచ్‌ను సన్మానిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

### కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

-గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

**ములుగు, డిసెంబరు 21 (ప్రభాతవార్త):** బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే న్యాయం జరుగు తుందని కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ నియోజక వర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొ న్నారు. ఆదివారం ములుగు మండల పరిధిలోని క్షీరసాగర్ గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి కొన్యాల బాల్‌రెడ్డి సర్పంచ్‌గా ఎన్నిక కావడంతో ఆయన విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరైన తూంకుంట నర్సారెడ్డికి భారీ గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులంతా ఏకమై నిత్యం ప్రజా సేవలో ఉండే కొన్యాల బాల్‌రెడ్డిని గెలిపించుకోవడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. క్షీరసాగర్ గ్రామాభివృద్ధికి ప్రభుత్వం నుండి అత్యధిక నిధులు వచ్చే విధంగా తనవంతు కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా రాబోయే ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి ఎంపిపి, జెడ్‌పిటిసి స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేవిధంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని కోరారు. అనంతరం నూతన సర్పంచ్ కొన్యాల బాల్‌రెడ్డి గ్రామస్తులందరికీ గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయం వద్ద భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి తారక సురేష్, మాజీ సర్పంచులు మక్తాల వెంక టేష్‌గౌడ్, క్యాతి యాదమ్మ, నర్సింగరావు, నరగామ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, జహంగీర్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


క్షీరసాగర్‌లో నర్సారెడ్డికి గజమాలతో స్వాగతం పలుకుతున్న దృశ్యం


కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలిసిన దృశ్యం

### గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు అందిస్తా

కేంద్ర మంత్రి బండి సంజయ్

**కోహెడ, డిసెంబరు 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బిజెపి సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఆదివారం కరీంనగర్‌లోని కేంద్ర మంత్రి బండి సంజయ్ పార్లమెంటు కార్యాలయంలో కలిశారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ సర్పంచ్‌లుగా, ఉప సర్పంచ్‌లుగా, వార్డు సభ్యులుగా గెలుపొందిన వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి చేసేందుకు అధిక నిధులు అందిస్తానని కేంద్ర మంత్రి తెలిపారు. ప్రజలతో మమేకం అయి ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని సూచించారు.

### లోక్ అదాలత్‌లో 316 కేసుల పరిష్కారం

**నారాయణఖేడ్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** నారాయణఖేడ్ మున్సిఫ్ కోర్టులో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 316 కేసులు పరిష్కారించినట్టు న్యాయమూర్తి మంథని శ్రీధర్ తెలిపారు. కోర్టు పరిధి మండలాలకు సంబంధించిన పెండింగ్ కేసుల్లో రాజీకి వచ్చిన కక్షిదారఉల కేసుల పూర్వాపరాలు పరిశీలించి రాజీమార్గంలో పరిష్కరించినట్టు పేర్కొన్నారు. ఇందులో న్యాయవాదులు, కోర్టు, పోలీసు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

### అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మాక్ డ్రిల్

జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**హత్నూర, డిసెంబరు 21, ప్రభాతవార్త :** పారిశ్రామిక ప్రమాదాలపై హత్నూర మండలం బోరపట్ల వద్ద గల అరబిందో ఫార్మా లిమిటెడ్‌యూనిట్‌వన్‌లో ఈ నెల 22 న మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పారిశ్రామిక ప్రమాదాలు సంభవించిన సమయంలో చేపట్టాల్సిన తక్షణ చర్యలపై అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయి సన్నద్ధతతో ఉండాలనే ఉద్దేశంతో ఈ నెల 22న సాయంత్రం 5:00 గంటలకు సంగారెడ్డి జిల్లా పరిధిలోని అరబిందో ఫార్మా కంపెనీ యూనిట్ వన్ (ఆపిటోరియా) ప్రాంగణంలో ప్రయోగాత్మకంగా మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ మాక్ ఎక్సర్ సైజ్ జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ( ఎన్ డి ఎం ఏ) సహకారంతో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరిశ్రమల్లో ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, శాఖల మధ్య సమన్వయం, సహాయక చర్యల వేగం, లోపాలు, వ్యవస్థల సామర్థం, సమన్వయం వంటి అంశాలను పరిశీలించడమే ఈ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశ మని అన్నారు. మాక్ డ్రిల్‌లో ప్రమాదం సంభవించి నప్పుడు చేపట్టే చర్యలు, ఉద్యోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, గాయపడిన వారికి ప్రాథమిక వైద్యం అందించడం, అగ్నిమాపక చర్యలు, అంబులెన్స్ సేవలు, పోలీస్ భద్రత, రెవెన్యూ మరియు వైద్య శాఖల సమన్వయంతో చేపట్టే సహాయక చర్యలను ప్రత్యక్షంగా ప్రదర్శించ నున్నట్లు తెలిపారు. మాక్ డ్రిల్‌లో అగ్నిమాపక శాఖ, పోలీస్ , వైద్య , రెవెన్యూ, పరిశ్రమలు, తదితర శాఖలతో పాటు అరబిందో ఫార్మా యాజమాన్యం, ఉద్యోగులు పాల్గొంటారని పేర్కొన్నారు.

# బెల్ట్‌షాపులపై పోలీసుల దాడులు

### బైండోవర్ ఉల్లంఘించిన ఇద్దరికి రెండు లక్షల జరిమానా

**హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాన్న సమాచారం అందుకున్న హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి పొట్లపల్లిలోని బండి మల్లేశం అనే వ్యక్తి ఇంట్లో శనివారం అంర్ధరాత్రి అకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు రూ. 6,130 విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అక్రమంగా మద్యం విక్రయిస్తూ పట్టుబడిన ఇద్దరు వ్యక్తులు గతంలో బైండోవర్ అయ్యి, మళ్లీ నిబంధనలు ఉల్లంఘించిన ఇద్దరికి చెరో రూ. 1 లక్ష జప్తు చేయాలని హుస్నాబాద్ తహసీల్దార్‌కు సిఫార్సు చేసినట్లు వివరించారు. హోటళ్లు, రెస్టారెంట్లు, ధాబాల్లో మద్యం తాగడానికి (సిట్టింగ్స్) అనుమతి ఇస్తే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకో బడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అక్రమ మద్యం, గంజాయి లాంటి విక్రయాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.


అక్రమంగా నిల్వ చేసిన మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకున్న పోలీసుల దృశ్యం

### శాస్త్రీయ సృజనాత్మకత విద్యార్థుల్లో పెంపొందించాలి

: కరస్పాండెంట్ జైపాల్ రెడ్డి

**గుమ్మడిదల డిసెంబరు 21 ప్రభాతవార్త :** వివేకానంద హైస్కూల్‌లో విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించేందుకు భారీ స్థాయిలో సైన్స్ ఫెయిర్ శనివారం రోజున నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు రూపొందించిన 250కి పైగా ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి.ఈ ప్రదర్శనలో వ్యవసాయం, వర్షపు నీటి సంరక్షణ, సేంద్రీయ వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలతో పాటు సైన్స్, మ్యాథ్స్, భాషలకు సంబంధించిన అనేక అంశాలపై ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి.విద్యార్థులు తమ ప్రాజెక్టులను ఎంతో ఆత్మవిశ్వాసంతో వివరించగా, వాటిని తిలకించిన తల్లిదండ్రులు, సందర్శకులు విద్యార్థుల ప్రతిభను అభినందించారు.

ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిమ్ముల జైపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ లత విద్యార్థులు, ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలు, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందిస్తాయని వారు తెలిపారు.సైన్స్ ఫెయిర్‌ను సందర్శించిన తల్లిదండ్రులు కూడా విద్యార్థులు ఉపాధ్యాయులు చేసిన కృషిని ప్రశంసిస్తూ, పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.



సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న విద్యార్థుల దృశ్యం

# కాలిబూడిదైన 3 వేల క్వింటాళ్ల పత్తి

### -3 కోట్ల ఆస్థి అగ్నికి ఆహుతి

**కంగ్టి, డిసెంబరు 21, ప్రభాతవార్త:** 3వేల క్వింటాళ్ల పత్తి అగ్నికి ఆహుతి అయిన సంఘటన సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని


తూర్కవడగంలో కాలిపోయిన 3వేల క్వింటాళ్ల పత్తి దృశ్యం

తూర్కవడగంలోని శ్రీ సమర్థ్ కోటేక్స్ పత్తి కొనుగోలు కేంద్రంలో చోటు చేసుకుంది. పత్తి అగ్నికి ఆహుతి కావడంతో అక్షరాల 3వేల కోట్ల రూపాయల ఆస్తి కాలిబూడిదయింది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. రైతుల నుంచి కొనుగోలు చేసిన పత్తిని తరలిస్తున్న తరుణంలో ట్రాక్టర్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగి ట్రాక్టర్‌లోని పత్తికి మంటలు అంటుకోవడంతో క్షణాల వ్యవధిలో మంటలు చుట్టు పక్కలకు వ్యాపించి కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్న పత్తికి మంటలు వ్యాపించడంతో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. పత్తి కొనుగోలు కేంద్రంలో మంటలు అంటుకున్నట్లు తెలుసుకున్న కంగ్టి సిఐ వెంకట్‌రెడ్డి, ఎస్ఐ దుర్గరెడ్డిలు తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని పత్తికి మంటలు అంటుకున్న తీరుపై ఆరా తీశారు. అగ్ని ప్రమాదంలో 3వేల క్వింటాళ్ల పత్తితో పాటు జిన్నింగ్ యంత్రం, సామాగ్రిలు పూర్తిగా కాలిబూడిదయ్యాయని, 3 కోట్ల వరకు ఆస్థి నష్టం జరిగిందని కేంద్రం నిర్వాహకులు పేర్కొన్నారు. అగ్ని ప్రమాదం చోటుచేసుకున్న సమయంలో కొనుగోలు కేంద్రంలో కార్మికులు ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం వాటిల్లలేదు. అగ్ని ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తును ప్రారంభించారు.

### మండల కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**చిన్నకోడూరు, డిసెంబరు 21, ప్రభాతవార్త :** చిన్నకోడూరు మండల కురుమ సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్ను కున్నారు. మండల కురుమ సంఘం అధ్యక్షులుగా బట్టు కిష్టయ్య, ఉపాధ్యక్షులుగా రాగుల రవి, ప్రధాన కార్యదర్శిగా ఎలుపల్లి మొండయ్య,కోశాధికారిగా పేర్ని నరసింహులు, కార్యదర్శిగా సాయిలు,రాహుల్, సలహాదారులుగా బైతీ శంకర్, మంద సంపత్, లక్కీ ముత్యం, కండి పరుశరాములు ఎన్నికయ్యారు.





క్రికెట్ క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఈటల రాజేందర్

## చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

### ఎంపి ఈటల రాజేందర్

**కంటోన్మెంట్, డిసెంబరు 21 ప్రభాతవార్త:** యువతీ, యువకులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి 101 జయంతిని పురస్కరించుకొని ఆదివారం మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక ఆధ్వర్యంలో మారేడ్‌పల్లి షెనాయ్ ప్లే గ్రౌండ్‌లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్స్ విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. క్రీడాకారులను తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. ఈ క్రీడల్లో 16 జట్లు పాల్గొన్నారు. ప్రథమస్థానంలో నిలిచిన క్రికెట్ జట్టుకు 10 వేల నగదు,ద్వితీయ స్థానానికి 5 వేల నగదుతోపాటు క్రికెట్ కిట్స్‌ను కొంతం దీపిక సహాయ సహకారాలతో అందించినందుకు ఎంపీ ఈటల అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కంటోన్మెంట్ బోర్డు మెంబర్ బానుక నర్మద, పిట్ల నాగేశ్, టోపీ శంకర్,జిత్తూ, ప్రశాంత్, చిన్న వీరయ, సాయి, రమేశ్, గణేష్, హరి, నర్సింగ్, రాహుల్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

### లతాపేష్కర్‌కు ఇన్స్పిరేషనల్ ఉమెన్ ఆథర్స్ అవార్డు



లతాపేష్కర్ కు ఇన్స్పిరేషనల్ ఉమెన్ ఆథర్స్ అవార్డు ను అందజేస్తున్న శ్రీవల్లి, క్రితికశర్మ

**బేగంపేట, డిశంబరు 21,ప్రభాతవార్త :** లతాపేష్కర్ రచనలు చిన్నారులను స్ఫూర్తిదాయక కథలతో ప్రేరేపిస్తాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. బేగంపేట దేవనార్ అంధుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి లతాపేష్కర్‌ని విలాస ద సైన్స్ ఆఫ్ మాక్సిన్, అక్షీ పబ్లికేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఫౌండర్ పసుపులేటి శ్రీవల్లి, మిస్ ఇండియా 2018 క్రితికశర్మ మాట్లాడుతూ లతాపేష్కర్ ఆంగ్ల భాషలో ఇంతవరకు రాసిన ఆరుపుస్తకాలు రచించారని, అవి పిల్లలను స్ఫూర్తి దాయకంగా ప్రేరేపిస్తాయన్నారు. ఆమెను ఇన్స్పిరేషనల్ మహిళా రచయిత్రి అవార్డుతో సత్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రచయిత లతాపేష్కర్ మాట్లాడుతూ తనకు అవార్డు అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేసారు.

### ఎన్‌ఆర్ఆర్‌పురం కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలోని థర్డ్ పార్టీ రిజిస్ట్రేషన్‌కు కృషి

**యూసుఫ్‌గూడ, డిసెంబరు 21, ప్రభాతవార్త :** ఎన్ఆర్ఆర్‌పురం కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలోని థర్డ్‌పార్టీ రిజిస్ట్రేషన్ కోసం కృషి చేయటం జరుగుతుందని సొసైటీ అధ్యక్షులు షేక్ యూసుఫ్ ఉద్దీన్ అన్నారు. ఆదివారం బోరబండ సైట్3లోని ప్రొఫెసర్ జయశంకర్ కమ్యూనిటీ హాల్‌లో ఎన్ఆర్ఆర్‌పురం కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు షేక్ యూసుఫ్ ఉద్దీన్ మాట్లాడుతూ 2,400 మంది సభ్యులు ఉన్న ఈ సొసైటీలో కొద్ది మందికి ఇళ్లు కేటాయించలేదని ఈ సమస్య పరిష్కారానికి ఒక్క ఎకరా 4 గుంటల స్థలం కోసం తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. సొసైటీ సభ్యుల సమస్యలు తీర్చడంతో పాటు వాళ్లకు అన్ని వేళల పాలక మండలి అందుబాటులో ఉంటుందని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ భీమ్‌రాజ్ పరిశీలకుడిగా హాజరయ్యారు. సొసైటీ కార్యదర్శి మహ్మద్ ఇమామ్ ఘోరీ, ఉపాధ్యక్షుడు ఐలయ్య, కోశాధికారి సత్యనారాయణ, మేనేజింగ్ సూపర్ వైజరీ సభ్యులు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి సహకరించాలి

### ఈటలను కోరిన ఎమ్మెల్యే కృష్ణారావు

**కూకట్‌పల్లి, డిసెంబరు 21, ప్రభాతవార్త :** కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని సమస్యల పరిష్కారానికి సహకారం అందించాలని, గాజుల రామారం తదితర ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు కృషిచేయాలని కోరుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజక వర్గం సభ్యుడు ఈటల రాజేందర్‌ని వారి స్వగృహంలో ఆదివారం కలిసి కోరారు. గత ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరైన అభివృద్ధి పనులు కూడా ఈ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని ప్రజా సమస్యల పరిష్కారానికి పార్లమెంట్ సభ్యుడిగా సహకారం అందించాలని కోరగా ఎంపీ ఈటల రాజేందర్ సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోఉన్న గాజులరామారం గ్రామ సర్వే నంబర్ 307లోని 317 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూముల్లో ఏళ్లతరబడి నివాసం ఉంటున్న పేదల జోలికి వెళ్లకుండా పట్టా భూముల పేరుతో ప్రభుత్వ భూములను చెరబట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని అందుకు కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సానుకూలంగా స్పందించిన ఈటల రాజేందర్ త్వరలో ప్రభుత్వపరంగా చర్యలు తీసుకునేలా చూస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఎంపి నిధులను కేటాయించడం ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు.

## టైపిస్ట్, స్టెనోగ్రాఫర్ పోస్టులను భర్తీ చేయాలి

**సైఫాబాద్, డిసెంబరు 21 ప్రభాతవార్త:** దశాబ్దకాలంగా రాష్ట్రంలోని టైపిస్ట్, స్టెనోగ్రాఫర్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో 50 వేల మంది నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఆనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలంగాణ రికగ్నైయిజ్డ్ రైటింగ్, షార్ట్‌హ్యాడ్ అండ్ కంప్యూటర్ అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయంలో సిఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని రాబోయే అన్ని నోటిఫికేషన్లలో, గ్రూప్స్‌లో టైపిస్ట్, స్టెనోగ్రాఫర్ పోస్టులను భర్తీ చేయాలని అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సిఎంఓ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేయడం జరిగిందని ఆదివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన తెలిపారు. న్యాయస్థానాల్లో నిర్వహిస్తున్న తరహాలో నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలని, ప్రపంచాన్ని ఏకచత్రాధిపత్యాంగా జంట కళల వృత్తి నైపుణ్యం కలిగిన ఈ రంగాన్ని కాపాడాలని ఆయన సిఎంకు విజ్ఞప్తి చేశారు. స్కిల్ విశ్వవిద్యాలయం ప్రారంభించడమనేది గొప్ప నిర్ణయమని, ఇందులో టైప్‌రైటింగ్, షార్ట్ హ్యాండ్ స్కిల్‌ను కూడా చేర్చాలని తమ రంగానికి ప్రాధాన్యత కల్పించాలని సిఎం, యూనివర్సిటీ ఛైర్మన్‌ను కోరారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన యువత ఇలాంటి వృత్తి నైపుణ్యం కలిగిన కోర్సులనే ఎంచుకుంటారని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం చేస్తుందని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు వెంకటేశం, శశిధర్, బాలరాజు, అశోక్, నరసింహారావు, సత్యవతి, తిరుపతిరెడ్డి, నిరుద్యోగ అభ్యర్థులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న సతీష్

# సనాతన ధర్మానికి ప్రతి రూపం 'ఆర్షధర్మం-వేదజ్ఞానం'

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు



ఆర్షధర్మం-వేదవిజ్ఞానం గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న రామచందర్‌రావు, నిత్యానందరావు, వల్లీశ్వర్

**నాంపల్లి, డిసెంబరు 21 ప్రభాతవార్త :** భారతీయ సంస్కృతి, సనాతన ధర్మానికి ప్రతి రూపం ఆర్షధర్మం-వేదజ్ఞానం గ్రంథమని, భారతావని వేలాది సంవత్సరాలుగా ఉన్న వేదజ్ఞానాన్ని యావత్ ప్రపంచానికి అందజేస్తున్న విశ్వవిద్యాలయమన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు వేదాలు భారతీయ సనాతన ధర్మాన్ని, ప్రజా జీవితాన్ని నడిపిస్తున్నాయన్నారు. మన సనాతన ధర్మ ఆచరణ, పరిరక్షణ, సంరక్షణ, ప్రచారం చాలా అవసరమని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్ష లక్ష్యం 2047నాటికి వికసిత భారత్ అని, ఆదిశగా ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సూచించారు. రానురాను వేదాలు కనుమరుగు, సంస్కృతం ప్రాధాన్యం తగ్గుతూ వస్తోందని, సంస్కృత భాష అభ్యున్నతికి ప్రధాని మోదీ 15 వందల కోట్లు ఇస్తున్నారని చెప్పారు. అయితే తమిళనాడు ముఖ్యమంత్రి కుమారుడు సంస్కృతం మృతభాష అన్నాడని, అన్నిభాషలకు మాతృతక సంస్కృతం ఎన్నటికీ మృతభాష కాజాలదని అదే జరిగితే మన భాషలే ఉండవని అన్నారు. డా. కేతరాజు పూర్ణిమ కామేశ్వరరావు, కేతరాజు వరలక్ష్మిలు రచించిన ఆర్ష ధర్మము-వేదజ్ఞానము, సనాతనధర్మాన్ని తరతరాలకు అందించేందుకు చేసిన కృషి శ్లాఘనీయమన్నారు. బొగ్గులకుటం, తిలక్‌రోడ్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళావేదికలో డా. కేతరాజు పూర్ణిమ కామేశ్వరరావు, కేతరాజు వరలక్ష్మిలు రచించిన ఆర్ష ధర్మము-వేదజ్ఞానము ఆవిష్కరణ, గ్రంథ పరిచయ మహోత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎన్. రామచందర్‌రావు, ఆత్మీయ అతిథులు బిసి కమిషన్ మాజీ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు,తుములూరి సాయినాథ శర్మ, జి.వల్లీశ్వర్, ఆచార్య తాడేపల్లి పతంజలి, టి.విశాలాక్ష్మి, యమునాపాఠక్, శేషాచలశర్మ, కె.సత్యనారాయణరావు, వంశీరామరాజు, మడిపల్లి దక్షిణామూర్తి తదితరులతో కలిసి ముందుగా ఆర్ష ధర్మం-వేదవిజ్ఞానం గ్రంథాన్ని ఆవిష్కరించారు. అనంతరం వేదశ్వాస, వేదశ్వాసకు చెందిన చిన్న చిన్న ఆడియో వీడియోలు సనాతనధర్మం మీద రికార్డుచేసి యూట్యూబ్ ద్వారా అందించే వేదశ్వాస ఆన్ ఎయిర్ లోగోలను ఆవిష్కరించారు. అనంతరం అతిథులు గ్రంథం గురించి ప్రసంగించారు.

# సమాజ శ్రేయస్సుకు 'బాలచెలిమి' తోడ్పాటు : రియాజ్



యువ రచయితలను సత్కరించిన రియాజ్, చిత్రంలో వేదకుమార్ తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 21 ప్రభాతవార్త** సమాజ శ్రేయస్సుకు బాలచెలిమి సంకలనాలు ఎంతగానే తోడ్పడతాయని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ డా. రియాజ్ అన్నారు. బాల చెలిమి జాతీయ బాలల కథల పురస్కారాల-2025 కార్యక్రమం ఆదివారం హిమాయత్‌నగర్‌లోని ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్‌లో జరిగింది. దేశవ్యాప్తంగా బాలసాహిత్యానికి సేవలందిస్తున్న యువ కథాకారులు, రచయితలను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బాలచెలిమి పత్రిక తెలుగుతో పాటుగా వివిధ భాషలలోకి అనువాదం చేసి, విద్యార్థులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. కరీంనగర్ కోటిలింగాల వద్ద లభించిన లిపి రూపం రూపాయిగా మారిందని, కృష్ణ, గోదావరి తీరాల లిపి తెలంగాణలోనే లభించిందని, తెలంగాణ ఉద్యమ సమయంలో దక్కన్ ల్యాండ్ పత్రిక ఎంతగానే సహాయ పడిందని, పర్యావరణ దృక్పథం వేదకుమార్‌లో ఉందన్నారు. బాలచెలిమికి ఎల్లప్పుడు తోడ్పాటునందిస్తామన్నారు. సభకు అధ్యక్షత వహించిన మణికొండ వేదకుమార్ మాట్లాడుతూ నవంబర్ 20న 2019 మొదటి గ్రంథాలయం పోచంపల్లిలో ఏర్పాటు చేశామన్నారు. కరోనా సమయంలో మాస్క్‌తో బాలచెలిమి గ్రంథాలయాలు పనిచేశాయన్నారు. గరిపల్లి అశోక్ కన్వీనర్‌గా గ్రంథాలయాలు స్థాపన విస్తృతం చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర స్థాయిలో అన్ని జిల్లాలకు బాలచెలిమి కన్వీనర్లు, చిత్రకారులు ఉండి బాల చెలిమిని ముందుకు తీసుకు వెళ్తున్నారన్నారు. బాల చెలిమి ద్వారా పుస్తకాలు ప్రచురిస్తున్నామన్నారు. బాలచెలిమి పత్రిక బాలలకు చేరేలా కృషి చేయాలన్నారు. 20 గ్రంథాలయాలు నూతనంగా ఏర్పాటు చేశామని, వాటిని చక్కగా నిర్వహించేలా కృషి చేయాలన్నారు. రావి శారద మాట్లాడుతూ పుస్తకాలు చదవడం అలవాటైతేనే పిల్లలు ఎదుగు తారన్నారు. పుస్తకాలు లేని లోటు ఇంట్లో కిటికీలు లేని ఇల్లు వంటివన్నారు. రఘు మాట్లాడుతూ మణికొండ వేదకుమార్ బాల చెలిమి ద్వారా బాలసాహిత్య విప్లవాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో చిత్రకారులు కూరెళ్ళ శ్రీనివాస్, ధనుంజయ, మాడభూషి లలితాదేవి, ప్రవీణ్‌శర్మ, పైడిమర్రి గిరిజ తదితరులు పాల్గొన్నారు. కాగా, జాతీయస్థాయి కథల పోటీలు మూడు విభాగాల్లో జరిగాయి. పెద్దలురాసిన బాలల కథలు, యువత రాసిన బాలల కథలు,పాఠశాల విద్యార్థులు రాసినకథలు నిర్వహించబడాయి. నిపుణులైన జ్యూరీ సభ్యుల బృందం పోటీలో వచ్చిన కథలను సమగ్రంగా పరిశీలించి, మూడు విభాగాల్లోని ఉత్తమ కథల నుంచి 36 మంది విజేతలను ఎంపిక చేసింది.

### పంచముఖ ఆంజనేయ శ్రీలక్ష్మి వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**చిక్కడపల్లి డిసెంబరు 21 ప్రభాతవార్త :** ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని శ్రీశృంగేరి జగద్గురు మహా సంస్థానం, శ్రీ పంచముఖ ఆంజనేయ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను 2026 జనవరి 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు వైభవంగా నిర్వహించబోతున్నట్లు ఆలయం ధర్మాధికారి కళావి ఎస్ జానాదార్ధన మూర్తి, సీఈఓ పి ఏ.మురళి వివరించారు. 20, 21న ఉదయం 7 గంటలకు విష్ణుసహరనమ పారాయణం, స్వామివారికి అర్చన, బాలభోగం, నివేదన, మంగళ నీరాజనం, మంత్రపుష్పం, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, స్వామిఫరిని పెండ్లి కుమారుణ్ణి, అమ్మవార్లను పెండ్లి కుమార్తెను చేయ దం జరుగుతుందన్నారు. సాయంత్రంసంతానార్థులకు గరుడ ప్రసాదం పంపిణి చేస్తామన్నారు. కాగా 21 న సాయంత్రం శ్రీవార్ల రాయబారామహోత్సవమ్ ఉంటుందని, 22న శ్రీవార్ల శాంతి కళ్యాణం, అనంతరం శ్రీవార్ల గరుడోత్సవం ఉంటుందన్నారు. 23 న మహా సుదర్శన హోమం, సాయంత్రం శేషవాహన సేవ, 24న కొట్నాల వసంతోత్సవం, చక్రస్నానం, సాయంత్రం ధ్వజ అవరోహణం, మూగబాలి,ద్వాదశ ప్రదక్షిణములు పవళింపు సేవ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలుంటాయని, భక్తులు పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

### ఆర్యనగర్ ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన

**తార్నాక, డిసెంబరు 21 ప్రభాతవార్త :** ప్రజల ఆరోగ్యమే ప్రథమ లక్ష్యంగా అపోలో హాస్పిటల్స్ సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంప్ కార్యక్రమం ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని లాలాపేట్ శాంతి నగర్‌లోని ఆర్యనగర్ కమ్యూనిటీ హాల్‌లో సికింద్రాబాద్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిషోర్ యాదవ్, తార్నాక డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరుద్ ఆధ్వర్యంలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటలవరకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, నిపుణుల వైద్యుల సలహాలు, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బీపీ, రాండమ్ బ్లడ్ షుగర్ టెస్ట్, కొలెస్ట్రాల్ టెస్ట్, జనరల్ ఫిజిషియన్ కన్సల్టేషన్, దంత వైద్య పరీక్ష, కంటి పరీక్ష, ఆడియోమెట్రీ టెస్ట్, డెర్మటాలజీ అండ్ కాస్మెటాలజీ సలహాలు, అలాగే వైద్యుల సూచనమేరకు ఈసీజీవంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ అదం సంతోష్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వ హించిన మాజీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కిషోర్ యాదవ్, తార్నాక యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అనిరుధ్ మాట్లాడుతూ, ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బలంగా ఉంటుంది.



పురస్కార గ్రహీతలతో కృష్ణకుమారి, గౌరీశంకర్, శశిబాల తదితరులు

### నేటి మహిళారత్నాలు మహోన్నత ప్రజ్ఞాశీలులు

**రవీంద్రభారతి, డిసెంబరు 21 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో కమలాకర లలితకళాభారతి ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలోని సమావేశ మందిరంలో జరిగిన సాహిత్య కార్యక్రమంలో మహిళారత్న పురస్కారాలు అందుకున్న మహిళాప్రముఖులు వారివారి రంగాల్లో మహోన్నత ప్రతిభాపాటవాలు కలిగిన ప్రజ్ఞాశీలులు అన్ని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, రచయిత్రి డా. కె.వి.కృష్ణకుమారి అన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళారత్న డా. కె.వి.కృష్ణకుమారి విశిష్ట అతిథులు కవిత విజ్ఞాన్ శశిబాల, విద్యావేత్త ఎ.ఉపేంద్ర, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు భారతీ కమలాకర్ తదితరులతో కలిసి నిష్ణాతులు వాసిరెడ్డి మల్లీశ్వరి-సాహిత్యం; డా. మండపాక మహేశ్వరి-వ్యవసాయం; డా. జి.ఎల్.కె.దుర్గ-సామాజికంలను ఘనంగా సత్కరించి మహిళారత్న పురస్కారాలు ప్రదానంచేసి ఎంతగానో అభినందించారు. సభకుముందు సాంస్కృతిక కార్యక్రమంలో పిఎంఎస్ఆర్ఐ జిల్లా ఉన్నతపాఠశాల, తొగుట విద్యార్థులు ప్రదర్శింపబడిన భువన విజయం రూపకం ఆహుతులను అమితంగా ఆకట్టుకుంది.

### మహిళా వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం రద్దు

**సైఫాబాద్, డిసెంబరు 21 ప్రభాతవార్త:** చింతల్‌బస్తీలోని వీరనగర్‌లోగల జైభీమ్ మహిళా వెల్ఫేర్ అసోసియేషన్ పేరిట కొంతకాలంగా అసోసియేషన్‌లో ఉన్న సభ్యుల పద్ధతులను నచ్చక కార్యవర్గాన్ని రద్దుచేయడం జరిగిందని అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.అరుణ్‌బాయి, బి.అనురాధ తెలిపారు. మరి కొంతమంది సభ్యులు సంస్థ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని అందువల్లే కార్యవర్గాన్ని రద్దు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా అసోసియేషన్ పేరుచెప్పుకుని అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా, జరగరాని సంఘటలు జరిగినా తమ అసోసియేషన్‌కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. త్వరలో కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు.

# ప్రజాభిప్రాయానికి వ్యతిరేకం జిహెచ్‌ఎంసిలో మున్సిపాలిటీల విలీనం

### ఎమ్మెల్యే వివేకానంద్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద

**నిజాంపేట్, డిసెంబరు 21, ప్రభాతవార్త** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బందారి లేఔట్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నిజాంపేట్ జిహెచ్ఎంసీ సర్కిల్ బిఆర్ఎస్ క్రియాశీల కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై రానున్న జిహెచ్ఎంసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపుపై అనుసరించాల్సిన వ్యూహాలను దిశానిర్దేశంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఆదాయం పెంచుకోవడానికి శివారు మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం చేస్తూ ప్రభుత్వం అనాలోచితంగా ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలో నేడు దుష్ట పరిపాలన కొనసాగుతుందని, ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా, అశాస్త్రీయంగా విలీనంపై ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలను తీసుకుంటూ ప్రజాకంటక ప్రభుత్వంగా పాలన నిర్వహిస్తుందన్నారు. ప్రజల్లో కాంగ్రెస్‌పట్ల విసుగు, అసహ్యం పుట్టింది. దానికి నిదర్శనమే మొన్న జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి నాలుగు వేల స్థానాలు ప్రజలు కట్టబెట్టారన్నారు. ఈ పార్టీ ఫిరాయింపులపై ఎవరైనా ప్రశ్నిస్తే రాజ్యాంగం గురించి రాహుల్‌తో మాట్లాడుకోండి అంటూ ముఖ్యమంత్రి వెకిలి నవ్వులు నవ్వుతున్నాడు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని నిజాంపేట్ కార్పొరేషన్‌తో పాటు అన్నీ ప్రాంతాలను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. మనం చేసిన సంక్షేమాన్ని, అభివృద్ధితో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించేలా ప్రతీ నాయకుడు, కార్యకర్త పనిచేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రానికి బిఆర్ఎస్ పార్టీయే శ్రీరామరక్ష అని అన్నారు. రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాలలో పార్టీ పదవులతోపాటు అనుబంధ సంఘాల పదవులను భర్తీ చేసుకుంటూ పార్టీని తిరిగి మరింత బలోపేతం చేద్దామని అన్నారు. ఈ సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు జ్యోతి నర్సింహా రెడ్డి, బొర్రా దేవి చందు ముదిరాజ్, పెద్దిరెడ్డి సుజాత శ్రీను, వాకాలపుడి రవి కిరణ్, కాసాని సుధాకర్, కాసాని శిరీష వీరేష్, రాఘవేంద్ర రావు, బాలాజీ నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, చంద్రగిరి జ్యోతి సతీష్, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని, ఎన్నికలెప్పుడు వచ్చిన నిజాంపేట్ పరిధిలోని నాలుగు డివిజనల్లో గులాబీ జెండా ఎగరేలా ప్రతీ నాయకుడు, కార్యకర్త సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.



డా. విల్సన్‌ను బెస్ట్‌సింగర్ అవార్డుతో సన్మానిస్తున్న దృశ్యం

## విల్సన్‌కు బెస్ట్ సింగర్ అవార్డ్ ప్రదానం

**నాంపల్లి, డిసెంబరు 21 ప్రభాతవార్త :** వందలాది సినీగీతాలను సుమధురంగా ఆలపిస్తూ శ్రోతలను మైమరపిస్తున్న ప్రముఖ వర్ధమాన గాయకుడు డా. ఆలూరి విల్సన్‌కు బెస్ట్ సింగర్ అవార్డు 2025తో ఘనంగా సత్కరించి అభినందించారు. ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీనుల విందుగా జరిగిన సినీ గానలహరి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ సినీనటుడు, మా ఎగ్జిక్యూటివ్ మెంబరు డా. చింతకుంట రామ్ మాణిక్‌రావు గౌరవఅతిథులు సిటీ సివిల్ కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ డా. పి.వి.పి.అంజనీకుమారి, సంస్థ అధ్యక్షురాలు డా. ఎన్.ఇందిర, డా. రామకృష్ణ చంద్రమౌళి, నిర్మాత జి.విజయ్‌కుమార్, కవయిత్రి రాఘవ రాజ్యలక్ష్మి, సంఘ సేవకురాలు పూజగుప్త తదితరులతో కలిసి విల్సన్‌కు అవార్డును అందజేసి శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సినీ గానలహరిలో వర్ధమాన గాయకులు ఆణిముత్యాల్లాంటి సుమధుర పాటలను వీనులవిందుగా ఆలపించి తన్మయుల్ని చేశారు.

## బేగంపేట నుంచి శబరిమలకు పాదయాత్ర

**బేగంపేట డిసెంబరు 21,ప్రభాతవార్త :** బేగంపేట నుంచి అయ్యప్ప స్వాములు పాదయాత్రగా శబరిమలకు బయలుదేరారు. ఈ సందర్భంగా బేగంపేట అల్లంతోటబాయిలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజలో బేగంపేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌరపల్లి రమేష్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ బేగంపేట నుంచి శబరిమలకు బయలు దేరిన స్వాముల పాదయాత్ర క్షేమంగా జరగాలని కోరుకున్నారు. అయ్యప్పకు పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేసారు. కన్ని స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజలో చిన్నబాబు, శాంతి, అజయ్, కిషోర్‌యాదవ్, శ్రీనివాస్, శేఖర్‌యాదవ్, అచ్చుత్‌యాదవ్,దర్గ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

### పేదవారికి దుప్పట్ల పంపిణీ

**మెహిదీపట్నం, డిసెంబరు 21, ప్రభాతవార్త :** పేదవారికి సేవ చేయడం లోనే నిజమైన ఆనందం కలుగుతుందని తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు బందారి వెంకటేష్ తెలిపారు. కార్వాన్, జియాగూడ కమేల, లంగర్‌హౌస్, రేతిబౌలి, మెహిదీపట్నం, గుడిమల్కాపూర్ ప్రాంతాలలో ఫుట్‌పాత్‌లపై నిద్రించే పేదలకు దుప్పట్లను పంపిణీ చేసి మాట్లాడారు. చలికాలంలో ఎంతోమంది నిరుపేదలు దుప్పట్లను కొనలేని స్థితిలో ఉన్నారని అలాంటివారికి ఈ దుప్పట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా 200 దుప్పట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఆయనవెంట శివరాజ్, చంద్రకాంత్, మదన్‌యాదవ్ ఉన్నారు.

### 24 నుంచి అయ్యప్పస్వామి దేవాలయంలో మహాపడిపూజ

**యూసుఫ్‌గూడ, డిసెంబరు 21, ప్రభాతవార్త :** బోరబండలోని ఎన్ఆర్ఆర్ పురం సైట్2 మల్లన్న స్వామి ప్రాంగణంలో శ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో 17వ వార్షికోత్సవ మండల పూజా మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ నెల 24 బుధవారం నుంచి 26వ తేది శుక్రవారం వరకు జరిగే పూజా కార్యక్రమాలకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్‌యాదవ్‌ను ఆహ్వానించారు. అదేవిధంగా మాజీ ఉపమేయర్ బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్, మాజీ కార్పొరేటర్ జి.వనజా లక్ష్మణ్‌గౌడ్‌లను కూడా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు జి.లక్ష్మణ్‌గౌడ్, తివారి, నాని, కిరణ్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

### వైద్య పరిశోధనలకు వెంకటరంగయ్య భౌతికకాయం

**నిజాంపేట్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** మరణానంతరం దేహాన్ని వైద్యపరిశోధనల నిమిత్తం మెడికల్ కాలేజీలకు దానం చేయాలనుకునే వారి సంఖ్య ఇటీవలి కాలంలో పెరుగుతోంది. చనిపోయిన తర్వాత మట్టిలో కలిసిపోవడంకంటే నలుగురు వైద్యులు నేర్చుకునేందుకు దేహం ఉపయోగపడడమే మంచిదని భావించే వారు పెరుగుతున్నారు. కాగా నిజాంపేట్ డైమండ్ ప్యాలెస్, బృందావన్ కాలనీ నివాసి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ దామ వెంకట రంగయ్య (82) మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధన, వైద్యవిద్య ప్రయోజనాల కోసం ఆయన భార్య వాసిరెడ్డి రాధా, కుమార్తె, కుమారుడు, ఇతర కుటుంబ సభ్యులు బాచుపల్లిలోని మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు దానం చేశారు. కుటుంబ సభ్యులు ముందుకు వచ్చినందుకు మమతా కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నవీన్‌కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ పువ్వాడ నయన్‌రాజ్‌లు అభినందించారు.

### 20 శాతం రాయితీ హెల్త్ మెంబర్‌షిప్ కార్డ్స్ అందజేత

**నిజాంపేట్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** బాచుపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆర్యవైశ్య మిత్రులకు వాల్యూమేడ్ హాస్పిటల్ బాచుపల్లి వారి సహకారంతో 20 శాతం రాయితీ హెల్త్ మెంబర్‌షిప్ కార్డ్స్ ఇవ్వడం జరిగింది. ఈ అవకాశాన్ని 150 ఆర్యవైశ్య కుటుంబాలు సద్వినియోగ పరుచుకున్నారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి సంఘం అధ్యక్షులు నవీన్ కుమార్, వినయ్ సురేష్, విద్యాసాగర్, రవీందర్ ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వాల్యూమేడ్ యాజమాన్యానికి సతీష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వీరేందర్ రెడ్డి మాట్లాడుతూ అధ్యక్షులు నవీన్ ఇలాంటి కార్యక్రమాలు చాలా బాగా చేస్తున్నారని ఇవి వారి కమ్యూనిటీ సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలను వీరేందర్ రెడ్డి, బాల్రెడ్డి, రాజేందర్ పాల్గొన్నారు.

### బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో ప్రతిభచాటిన విద్యార్థులు



సర్టిఫికెట్లు అందజేస్తున్న కార్పొరేటర్ మండడి శ్రీనివాసరావు

**కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** కూకట్‌పల్లిలోని షటిల్ కోర్ట్ కమ్యూనిటీ హాల్‌లో గాడ్స్ ఆన్ వారియర్స్ షోతో ఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో 30 విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచి బెల్ట్ సర్టిఫికెట్లు సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెపిహెచ్బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ మండడి శ్రీనివాస రావు పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్ అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోదండ రామయ్య, రుద్రం మస్తాన్, ఆనంద్, సూరిబాబు, సత్య శ్రీనివాస్, భాష, పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు పాల్గొని విద్యార్థులకు బెల్టు సర్టిఫికెట్ అందించారని హైదరాబాద్ ఇంచార్జ్ పృధ్విరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి చీఫ్ ఎగ్జాం నియర్ క్లబ్బు ఫౌండర్ అబ్దుల్ నబీ సారధ్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్ శ్రీశైలం పాల్గొన్నారు.

### ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**కూకట్‌పల్లి, డిసెంబరు 21, ప్రభాతవార్త :** అఖిల భారత అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు అరుణ్‌గురుస్వామి అమర్నాథ్ గురుస్వాముల ఆశీస్సులతో, భార్గవ్‌శర్మ కరకమలములచే బాగ్‌అమీర్‌లో కనపర్తి నరసింహాచారి ఆధ్వర్యం లో నిర్వహించిన శ్రీఅయ్యప్ప స్వామి అష్టాదశ కలశపూజ 18వ మహా పడి పూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్య క్రమంలో శ్రీ సాయి మణికంఠ భజన మండలి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తి భజనపాటలతో ఆ ప్రాంతమంతా అయ్యప్ప నామస్మరణతో మార్మోగుతూ భక్తి పరవశంతో నిండిపోయింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నరసింహచారి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి మహాపడిపూజ మహోత్సవంలో పాల్గొని అయ్యప్ప స్వామి వారి అనుగ్రహాన్ని పొందారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న రాజేశ్వరరావుకి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.



## నూతన సర్పంచులకు సన్మానం..

**కేశంపేట, డిసెంబరు 21, ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల, నిర్దవెల్లి గ్రామాల నుండి సర్పంచులుగా ఎన్నికైన బీ కవితా కరుణాకర్ రెడ్డి, చేదురువల్లి భాస్కర్ గౌడ్‌లను తొమ్మిది రేకుల గ్రామ రెడ్డి యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కరుణాకర్ రెడ్డి స్వగృహంలో శాలువా, పూల బొకేతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సోదరులు బీసరత్నాకర్ రెడ్డి, ఎనుముల భూపాల్ రెడ్డి, నరేష్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సుజీవరెడ్డి, సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సామూహిక హనుమాన్ చాలీసా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

## ఆకట్టుకున్న సామూహిక చాలీసా పఠనం

**షాద్‌నగర్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** మొగిలిగిద్ద గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో మూడవ వరం దేవాలయంలో సామూహిక హనుమాన్ చాలీసా పఠనం జరిగింది. ప్రజలలో భక్తి తరంగాలు ఉప్పొంగిపోయాయి. గ్రామానికి చెందిన చిన్నారులు సమూహికంగా హనుమాన్ చాలీసా పఠనం చేసి దేవాలయంలో ఆధ్యాత్మికత వాతావరణాన్ని నింపారు. చిన్నారులు పవిత్రంగా శ్రీ గణపతి స్తోత్రం, నవగ్రహ స్తోత్రాలు ఏకకంఠంగా పారాయణం చేసి ఆకట్టు కున్నారు. నూతన సర్పంచిగా ఎన్నికైన బుగ్గ కృష్ణ చాలీసా పఠన బృం దాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, భక్తులు, తల్లిదండ్రులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. చిన్నారుల్లో భక్తి భావన పెంపొందించడం, సంస్కృతి – సంప్రదాయాలను పరిచయం చేయడం లక్ష్యంగా దేవాలయ నిర్వాహకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం అభినందనీయమన్నారు.



సిసి రోడ్డు పనులు పరిశీలిస్తున్న నాయకులు

## క్రిస్టియన్ కాలనీ అభివృద్ధికి చర్యలు

**షాద్‌నగర్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** షాద్‌నగర్ పట్టణంలో అత్యంత కీలక కాలనీ క్రిస్టియన్ కాలనీ అని ప్రభుత్వ కార్యాలయాలకు ఈ కాలనీ ద్వారా అనుసంధానమయ్యే రోడ్లతో పాటు ముఖ్య వీధుల్లో సిసి రోడ్ల నిర్మాణం పనులు పూర్తిస్థాయిలో చేపట్టబోతున్నట్లు పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి స్పష్టం చేశారు. కాలనీలో సిసి రోడ్డు నిర్మాణాన్ని బస్తీ వాసులతో కలిసి ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. సిసి రోడ్డు నిర్మాణంలో భాగంగా నాణ్యత తదితర అంశాలను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో క్రిస్టియన్ కాలనీలో దాదాపు ఒక కోటి రూపాయలు నిధులతో సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఇదివరకే ఒక రోడ్డు పూర్తి అయిందని మరికొన్ని రోడ్డు పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు. కాలనిలో ఇంకా శ్మశానవాటికకు వెళ్లే వైపు ఉన్న రోడ్డు అదేవిధంగా ఎమ్మార్వో ప్రభుత్వ కార్యాలయ రోడ్డు ఇంకా ఇతర ముఖ్యమైన రోడ్లను నిర్మించేందుకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తిరుపతిరెడ్డి తెలిపారు. క్రిస్టియన్ కాలనీ అన్ని కాలనీల కన్నా ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తానని తిరుపతిరెడ్డి తెలిపారు. సిసి రోడ్డును పరిశీలించిన వారిలో బస్తీ వాసులు అలెగ్జాండర్ సజ్జత్ అన్వర్ భాయ్ గిరి వజ్ర లింగం తదితరులు ఉన్నారు.

## 295 క్రిమినల్ కేసులు పరిష్కారం



లోక్ అదాలత్‌లో పాల్గొన్న న్యాయమూర్తి

**షాద్‌నగర్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** సివిల్, క్రిమినల్, బ్యాంకు, డ్రంక్ అండ్ డ్రైవ్, టెలిఫోన్ డిపార్ట్మెంట్, మరియు పిట్టి కేసుల పరిష్కారం దిశగా సాగిన లోక్ అదాలత్ కార్యక్రమం అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ స్వాతి రెడ్డి ఆదేశాలతో ప్రారంభమై ఆదివారం సాయంత్రం ముగిసింది. లోక్ అదాలత్ కార్యక్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి తో పాటు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి, జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పట్టణ న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రాజీమార్గమే రాజమార్గంగా సాగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో కక్షి దారులు పాల్గొని వివిధ క్రిమినల్ కేసులలో రాజీ కుదుర్చుకున్నారు. లోక్ అదాలత్ కార్యక్రమంలో నేరం ఒప్పుకున్న కేసులకు గాను క్రిమినల్ కేసులు 295 పరిష్కారం కాగా, డ్రంక్ అం డ్ డ్రైవ్ కేసులు 557, సివిల్ కేసులు 01, టెలిఫోన్ కేసులు 29 మొత్తం 882, క్రిమినల్ కేసులలో కక్షి దారులు రాజీ కుదుర్చుకుని కేసుల ను పరిష్కరించుకోగా మొత్తం క్రిమినల్ కేసులు పరిష్కరించబడ్డాయి. లోక్ అదాలత్ కార్యక్రమం సందర్భంగా కేసుల పరిష్కారానికి చొరవ చూపిన న్యాయవాదులను మరియు పోలీసులను, కోర్టు సిబ్బందిని అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి అభినందించారు.

## శంషాబాద్ ప్రత్యేక జోన్ కోసం రేపు బంద్

**రంగారెడ్డి, (శంషాబాద్) , డిసెంబరు 21 (ప్రభాత వార్త):** శంషాబాద్‌ను ప్రత్యేక జోన్ ప్రకటించే వరకు ఉద్యమం ఆగదు.. సమిష్టిగా సమైక్యత చాటేలా ఈ నెల 23న తలపెట్టిన బంధం విజయవంతం చేయడం కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించాలని శంషాబాద్ జేఏసీ పిలుపునిచ్చింది. ఆదివారం శంషాబాద్ మున్సిపల్ పరిధిలో శంషాబాద్ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... శంషాబాద్ మున్సిపల్ పట్టణమును చార్మినార్ జోన్ లో వెళ్ళినం చేస్తే ఎంతటి ఉద్యమం అయిన చేస్తామని తెలిపారు. ఈనెల 23వ తేదీన శంషాబాద్ బందును స్వచ్ఛందంగా పాల్గొని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కోరారు. శంషాబాద్ ప్రాంతాన్ని చార్మినార్ జోన్ లో విలీనం చేయడం వల్ల పట్టణ ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని వారు తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజలకు నష్టం కలిగిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోణమొల్ల శ్రీనివాస్ ,దేవరపల్లి బుచ్చిరెడ్డి,దీప మల్లేష్ సీపీఐ పార్టీ నర్రా గిరి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మంచర్ల మోహనరావు, రజక సంఘం మెట్టు అశోక్, ముదిరాజ్ సంఘం పాముల సురేస్ ముదిరాజు, ఎమ్మార్పీఎస్ చిన్నగండు భాస్కర్,ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఆనంద్, రాచమల్ల వర్ధన్, ఎస్ ఎఫ్ ఐ ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి చట్టం ఉసురు తీయొద్దు

**ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి**

**రంగారెడ్డి అర్బన్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మహాత్మ గాంధీ పేరును తొలగించి చట్టానికి తుట్లు పొడువద్దు అన్ని ఏఐసిసి కార్యదర్శి, సిడబ్ల్యుసి ప్రత్యేక అతిథులు చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును మార్చాలన్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని అజీజ్ నగర్ ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసిసికార్యదర్శి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, పిసిసి అద్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంటెస్టడ్ ఎమ్మెల్యేలు భీమ్ భరత్, జగదీశ్వర్ గౌడ్, కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, ముద్దగొని రామ్మోహన్ గౌడ్, కార్పొరేషన్ చైర్మన్లు జ్ఞానేశ్వర్ ముదిరాజ్, జైపాల్, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, టిపిసిసి ఉపాధ్యక్షులు వేణు గౌడ్, రాష్ట్ర స్పోక్స్ పర్సన్ గౌరీ సతీష్ కుమార్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డిముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ



సందర్భంగా చల్లా మాట్లాడుతూ గ్రామీణ పేదల చెమటతో నడిచే చారిత్రాత్మక ఉపాధి పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడం గాంధీజీకి మాత్రమే కాదని దేశంలోని కోట్లాది గ్రామీణ పేదలకు చేసిన ఘోర అవమానమని మండిపడ్డారు. ఇప్పటికే ఈ పథకానికి నిధులు తగ్గించడం, బకాయిలు పెంచడం, పనిదినాల్లో కోతలు విధించడం ద్వారా గ్రామీణ ఉపాధి హక్కును కేంద్రం బలహీనపరుస్తోందని మండిపడ్డారు. ఇప్పుడు రాజకీయ ద్వేషంతో మహాత్మా గాంధీ పేరు కూడా తొలగించాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. యూపీఏ ప్రభుత్వం హయాంలో అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్, యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ సంకల్పంతో గ్రామీణ పేదలకు గౌరవప్రదమైన ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు గణనీయంగా తగ్గాయని, నిరుపేద కుటుంబాలకు జీవనాధారం కలిగిందని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించడం అంటే గ్రామీణ భారతానికే అవమానమన్నారు. ఇది గ్రామీణ ఉపాధి హక్కును నిర్వీర్యం చేసే కుట్రగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని స్పష్టం చేశారు. మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రటరీ సానం శ్రీనివాస్, సదా లక్ష్మీ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి, టిపిసిసి సెక్రెటరీ శివకుమార్, టీపీసీసీ ప్రచార కమిటీ మెంబర్ వసీర్ ప్రకాష్ గౌడ్, బడంగ్పేట్ మాజీ మేయర్ పారిజాత, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రోహిత్ రెడ్డి, సేవాదళ్ అధ్యక్షులు రమాకాంత్, అన్ని నియోజకవర్గాల ఏబి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, కార్పొరేషన్, డివిజన్ అధ్యక్షులు, మాజీ చైర్మన్లు, మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, ఎస్సీ, బీసీ, మైనారిటీ, ఎస్టీ, సేవాదళ్ విభాగాల నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు.

# గెలిచిన సర్పంచులు ప్రజల మన్ననలు పొందాలి

..ప్రజావసరాలను గుర్తించి బాధ్యతతో మెలగండి
..సర్పంచ్‌ల విజయోత్సవంలో బిజెపి రాష్ట్ర నేత ఆచారి

**తలకొండపల్లి, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన వారు ప్రజల అవసరాలను గుర్తించి గ్రామ ప్రజల మన్ననలు పొందే విధంగా బాధ్యతతో పని చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావుపేట్ సర్పంచిగా ఇమ్మడి మహేష్, గట్టు ఇప్పలపల్లి సర్పంచ్‌గా జీనుకుంట్ల చంద్రశేఖర్ గెలుపొందడంతో వారు నిర్వహించిన విజయోత్సవ ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా జరిగిన ఈ



వెంకట్రావుపేట విజయోత్సవ సభలో మాట్లాడుతున్న బిజెపి నేత ఆచారి

సందర్భంగా జరిగిన విజయోత్సవ సమావేశంలో ఆచారి మాట్లాడుతూ వెంకట్రావుపేట, గట్టు ఇప్పల పల్లి గ్రామాల సర్పంచులుగా బిజెపి అభ్యర్థులు గెలుపొందడం శుభపరిణామని, వారి గెలుపుకు కృషి చేసిన గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక అభి నందనలు తెలిపారు. గెలిచిన అభ్యర్థులు ప్రజలకు మేలు చేకూర్చే విధంగా వారికి ఎలాంటి సమస్యలు రాకుండా నిరంతరం తమ బాధ్యతలు గుర్తెరిగి పని చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ వారు ఈ రెండు సంవత్సరాల కాలంలో ప్రజలకు ఎలాంటి మేలు చేయక పోవడంతో వారిపై ప్రజలకు విరక్తి కలిగిందని ఆయన విమర్శించారు. సర్పంచ్ ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రజలు గట్టి గుణపాఠం చెప్పారని, రాబోయే ఎన్నికల నాటికి అధికార పార్టీ తుడుచుక పోవడం ఖాయమని ఈ సందర్భంగా నమ్మబలికారు. అనంతరం సర్పంచ్ గా గెల్పొందిన ఇమ్మడి మహేష్ చంద్రశేఖరులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దశరథ్ నాయక్, ఈశ్వర్ నాయక్ ,రమేష్, బిజెపి నాయకులు పాండు ప్రసాద్ కుమార్ నీలకంఠం బిజెపి నాయకులు పాండు ప్రసాద్ కుమార్ నీలకంఠం పాండు, శీను, గొరిగ వెంకటయ్య, లక్ష్మణ్ జి, జంగయ్య గౌడ్ ,మహేష్, తో పాటు ఆయా గ్రామాల బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోక్‌ఆదాలత్‌లో 1,019 కేసులు రాజీ

### 24.57 లక్షల జరిమానా

**చేవెళ్ల, డిసెంబరు 21, ప్రభాతవార్త :** లోక్ అదాలత్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు జిల్లా న్యాయమూర్తి బ్రుంగి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం చేవెళ్ల కోర్టు ప్రాంగణంలో లోక్ అదాలత్‌ను నిర్వహించారు. లోక్ అదాలత్‌లో 1019 కేసులను పరిష్కరించి, 24 లక్షల 57 వేయిల 200 వందల రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా న్యాయమూర్తి బ్రుంగి శ్రీనివాస్ మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా తక్కువ ఖర్చుతో పాటు సమయం కూడ ఆదా అవుతుందన్నారు. సాధ్యనమైనంత వరకు ప్రజలు కేసులను రాజీ కుదిర్చుకుంటే ఎంతో మెలు జరుగుతుందన్నారు. చిన్ని చిన్న తగాదాలతో కోర్టుల చుట్టు తిరుగుతూ సమయం వృథా చేసుకోకుండా రాజీ మార్గంతో నడుచుకోవాలన్నారు. రాజీ చేసుకునే అవకాశం గల వివిద రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్టం ఉల్లంఘన, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరి కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృదా చేసుకోవద్దని, రాజీ అంటే విజయం వైపు అడుగులు వేసే నిజమైన మార్గమన్నారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరగా న్యాయం అందితుందన్నారు. ప్రజలకు త్వరగా న్యాయం అందించడమే తమ న్యాయశాఖ లక్ష్యమన్నారు.



చేవెళ్ల కోర్టు ప్రాంగణలో లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్న న్యాయమూర్తులు శ్రీనివాస్, థశరథ రామయ్య, విజయ్‌కుమార్

ఈ కార్యక్రమంలో చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జీ కాట్రగడ్డ థశరథ రామయ్య, చేవెళ్ల జూనియర్ సివిల్ జడ్జి ఉపాధ్యాయ విజయ్‌కుమార్, జెసీజె జెఎఫ్‌సీఎంలు రిటైర్డ్ న్యాయమూర్తి సాంబశివ, బార్ అసోసియోషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి మహేష్‌గౌడ్, ప్రభుత్వ అభియోక్త గీతా వణజాక్షి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ కుమార్, గ్రేడ్–11 ఏపిపి అలేపా రాణి, ప్రధాన ఎపీపీ నూతన్తో, కోర్టు సూపరింటెంట్ క్రిష్ణావేణి కోర్టు సిబ్బంది, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రాజన్న పాలన రావాలి

**షాద్‌నగర్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** వైసిపి అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ పట్టణంలో పార్టీ నేతలు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. వైసీపీ జిల్లా నాయకుడు నేత శీలం శ్రీను ఆధ్వర్యంలో పట్టణంలోని ఆయన కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా శీలం శ్రీను మాట్లాడుతూ.. వైఎస్ రాజశేఖర రెడ్డి తనయుడిగా రాజకీయాల్లో అడుగుపెట్టిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, తనకంటూ ప్రత్యేకమైన రాజకీయ గుర్తింపును సంపాదించుకున్నారని అన్నారు. కాంగ్రెస్ అధిష్టానాన్ని ధిక్కరించి, అనేక అవమానాలు, అడ్డంకులను ఎదుర్కొంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారని గుర్తు చేశారు.ప్రజల మధ్యకు నేరుగా వెళ్లి, పాదయాత్రల ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకుని, ప్రజల నమ్మకాన్ని సంపాదించుకున్న నాయకుడు జగన్ అని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాల పాటు నిరంతర పోరాటం చేసి, పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారని తెలిపారు.పేదల పక్షపాతిగా నిలిచి, సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించిన నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అని ప్రశంసించారు.



కేక్ కట్ చేస్తున్న వైసిపి నాయకులు

నవరత్నాల వంటి సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి మేలు చేకూర్చారని చెప్పారు.తన తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రజల హృదయాల్లో సంపాదించుకున్న స్థానాన్ని, అదే విధంగా జగన్ మోహన్ రెడ్డి కూడా కొనసాగిస్తున్నారని అన్నారు. తెలంగాణ లో రాజన్న పాలన రావాలని ఆకాంక్షించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . భవిష్యత్తులో కూడా జగన్ మోహన్ రెడ్డి ప్రజా సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధి రోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పత్తి సంతు, నరసింహ, ఎలికట్ట బిక్షపతి, రాంరెడ్డి, కుంటోల్ల నరేష్, శివ, చెన్నయ్య, నరహరి యాదవ్, వెంకటే, శ్రీను, ప్రవీణ్,మహేష్, జగన్, రమణ రెడ్డి, మాజీ ఎంపిటిసి మంగంటి హనుమంత్ రావు , గణేష్,పాల్గొన్నారు.



ఖానాపూర్ సర్పంచ్ సిందూర వెంకటేష్‌ను సన్మానిస్తున్న చేవెళ్ల మాజీ ఎంపిపి మల్గారి విజయభాస్కర్‌రెడ్డి

## సర్పంచ్ బాధ్యతగా ఉంటేనే ప్రజలకు న్యాయం

**చేవెళ్ల, డిసెంబరు 21, ప్రభాతవార్త :** నూతనంగా ఎన్నికైన సర్పంచులు బాధ్యతతో పనిచేయాలని చేవెళ్ల మాజీ ఎంపిపి మల్గారి విజయభాస్కర్‌రెడ్డి సూచించారు. ఆదివారం చేవెళ్ల మండలం కేంద్రంలో నూతనంగా ఎంపికైన ఖానాపూర్ సర్పంచ్ సిందూర వెంకటేష్‌ను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చేవెళ్ల మాజీ ఎంపిపి మల్గారి విజయభాస్కర్‌రెడ్డి గ్రామాభివృద్ధికి సర్పంచుల పాత్రనే కీలకమన్నారు. గ్రామంలో ప్రథమ పౌరుడు సక్రమంగా ఉంటేనే గ్రామంలోని సమస్యలు పరిష్కారం మౌతాయన్నారు. గ్రామాల అభివృద్ధికి సర్పంచులు పాటుపడాలన్నారు. సర్పంచులు స్వలాభం కోసం కాకుండా గ్రామ సంక్షేమం కోసం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుల నత్తి క్రిష్ణారెడ్డి, సుదర్శన్, జైపాల్‌రెడ్డి, తొండుపల్లి రఘు, కొత్తకాపు ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం ముట్టడికి నేటి నుండి పాదయాత్ర

**ఆమనగల్లు, డిసెంబరు 21, ప్రభాతవార్త :** న్యాయవాదుల హక్కుల పరిరక్షణ, న్యాయమైన డిమాండ్ల సాధన కొరకై ఈనెల 24న చేపట్టనున్న న్యాయవాదుల సచివాలయ ముట్టడి విజయవంతం చేయాలని ఆమనగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకర్ యాదిలాల్ కోరారు. ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టేందుకు ఆమనగల్లు నుండి సోమవారం పాదయాత్ర ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. న్యాయవాదుల ప్రధానమైన డిమాండ్లు రక్షణ చట్టం అమలు, 41 ఏ పీఆర్ పీసీ చట్టం సవరించాలని, ఆరోగ్య భీమా పెంపు, జూనియర్ న్యాయవాదులకు నెలకు ..10,000 స్టైఫండ్ ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఈనెల 24 న సచివాలయం ముట్టడి ఉంటుందని ఆయన గుర్తు చేశారు. అందులో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు ప్రాథమిక కోర్టు ఆవరణ నుండి పాదయాత్రతో రాజధానికి బయలుదేరుతున్నట్లు ఆయన వివరించారు. పాదయాత్రలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవాదులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న అండేకర్ యాదిలాల్



## చంద్రధన అభివృద్ధికి ప్రత్యేక నిధులు

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హామీ**

**తలకొండపల్లి, డిసెంబరు 21, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గ్రామానికి చెందిన వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి విజయం సాధించిన కొత్త మహేష్, కిట్టు, శివకల, అయ్యన్న, భారతమ్మ, సత్తయ్యలతో పాటు గ్రామ కాంగ్రెస్ గ్రామ నాయకులు ఆదివారం హైదరాబాదులోని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. గెలుపొందిన వార్డు సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర వహించాలని, చంద్రధన అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఏ.రాజేందర్ రెడ్డి. బి. శంకర్ రెడ్డి. సంతోష్. చిత్తరంజన్. రవీందర్ రెడ్డి. సిమ్మారెడ్డి.వెంకట్ రెడ్డి విష్ణు.రామకృష్ణ అజయ్.మాజీ ఎంపీటీసీ సభ్యులు రాములు. సుభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గెలిచిన సర్పంచ్‌ను సన్మానించిన జైపాల్ యాదవ్

**తలకొండపల్లి, డిసెంబరు 21, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ సర్పంచ్‌గా గెలుపొందిన పుష్పమ్మ అంజిరెడ్డిని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆదివారం ఘనంగా సన్మానించారు. ఆదివారం గెలుపొందిన వార్డు సభ్యులు సర్పంచ్‌తో కలిసి వెంకటాపూర్ గ్రామస్తులు హైదరాబాదులోని జైపాల్ యాదవ్ స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని, రాబోయే ఎన్నికల్లోని స్థానాల్లో టిఆర్ఎస్ గెలుపొందడం ఖాయమని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ తుంగలో తొక్కిందని, దాంతో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, అందుకే స్థానిక సర్పంచ్ ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అధిక స్థానాలు కైవసం చేసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు గౌడ్ నాయకుడు లక్ష్మీనారాయణ వెంకట యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



గెలుపొందిన సర్పంచిని సన్మానిస్తున్న జైపాల్ యాదవ్

## సుంకిరెడ్డి సేవలు అభినందనీయం

**-సూదిని మనోహర్ రెడ్డి**

**మాడ్గుల, డిసెంబరు21, ప్రభాతవార్త:-** నిరుపేదలకు ఉచితంగా కంటి వైద్య సేవలు అందించడం అభినందనీయమని, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అభ్యుదయ భారత్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ సూదిని మనోహర్ రెడ్డిఅన్నారు. ఆదివారం మాడ్గుల మండల కేంద్రంలో ప్రత్యేక కంటి కంటి వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుంకిరెడ్డి ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఖరీదైన వైద్యానికి దూరంగా ఉన్నవారికి ఎంతో ఉపయోగపడుతుందని, కంటి పరీక్షలతో పాటు, కంటి శుక్లాల ఆపరేషన్లు ఉచితంగా చేయనున్నారని, అలాగే అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు కూడా అందజేస్తున్నారని, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఇప్పటికే వెల్దండ, ఆమనగల్, కల్వకుర్తి మండలాలలో విజయవంతంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి ఎంతోమంది నిరుపేదలకు విజయవంతంగా కంటి చూపును అందించారని, మాడ్గుల మండలంలో నాల్గవ క్యాంప్ ను ఏర్పాటు చేయడం సంతోషకరమని, ప్రముఖ వైద్య నిపుణులు శంకర నేత్రాలయ చెన్నై వారిని మన ప్రాంతానికి తీసుకొచ్చి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తున్న సుంకిరెడ్డి ప్రత్యేక అభినందించారు. ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మొదటి రోజు శిబిరాన్ని దాదాపు 300 మందికి పైగా సందర్శించగా, 200 మంది వరకు విజయవంతగా కంటి పరీక్షలు నిర్వహించామని చెప్పారు. పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకుంటున్నారని, నిరుపేదలు, వృద్ధులు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల గ్రామ నూతన సర్పంచ్ ముధేంటి రజిత దేవయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్, ఐక్యత ఫౌండేషన్ మండల ఇంచార్జ్ జైపాల్ రెడ్డి, నాగిళ్ళ శివ, ఎరుకలి శివ తదితరులు పాల్గొన్నారు.



కంటి వైద్య చికిత్సలో పాల్గొన్న సూదిని మనోహర్ రెడ్డి



వీరమణి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

## నిరుపేదకు అమ్మానాన్న ఫౌండేషన్ చేయూత

**కొడంగల్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి అమ్మానాన్న ఫౌండేషన్ అధ్వర్యంలో చేయూతని అందించారు. వివరాల్లోకి వెళితే..మండల పరిధిలోని అంగడిరైచూర్ గ్రామానికి చెందిన నీలి వీరమణి కుమారుడు రాములు పెద్దదిక్కుగా ఉండేవాడు. ఇటీవలే రాములు హఠాత్మరణంతో ఆ కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయింది.ఈ విషయం తెలుసుకున్న అమ్మా నాన్న ఫౌండేషన్ ప్రతినిధులు ప్రవీణ్‌కుమార్, చంద్రు, శ్రీనివాస్, నరహరి, శ్యాం, ప్రభాకర్‌గౌడ్, వెంకట్,అంజి, అశోక్, చిన్న నర్సిములు తదితరులు వీరమణి కుటుంబానికి అమ్మానాన్న ఫౌండేషన్ తరపున నిత్యవసర సరుకులతో పాటు రూ.రెండు వేల ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.




ఫౌండేషన అద్వర్యంలో అందించిన నిత్యవసర సరుకులు



ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

## మల్లన్న జాతర ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**పటాన్‌చెరు: డిసెంబర్ 21, ప్రభాత వార్త** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని అల్విన్ కాలనీలో గల బండల మల్లన్న జాతర మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆదివారం ఆలయ ప్రాంగణంలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు.జనవరి3,4 తేదీలలో జాతర నిర్వహించనున్నటు తెలిపారు. భక్తులసంఖ్యకు అనుగుణంగా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మల్లేష్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న దృశ్యం

**పటాన్ చెరు: డిసెంబర్ 21, ప్రభాత వార్త** మహిమాన్వితుడైన ఏసుక్రీస్తు ఆశీర్వాదంతో రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు సంపూర్ణ సహకారం అందిస్తానని రామచంద్రాపురం మాజీ ఎంపీపీ నాలకంటి యాదగిరి యాదవ్ అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని బండంగూడ మార్క్స్ నగర్ కాలనీలో గల న్యూ అపోస్టోలిక్ చర్చి ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బండంగూడ ప్రజల ఆశీర్వాదంతో తన రాజకీయ ప్రస్థానం ప్రారంభమై వార్డు సభ్యుడిగా, ఉపసర్పంచిగా, ఎంపీపీ సేవలందించడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో అవకాశం కల్పిస్తే మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో బండంగూడ ప్రాంతాన్ని ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతానని తెలిపారు. వంగరి అశోక్, నాగమల్లేష్ యాదవ్, పాస్టర్ రాజు, దేవేందర్, పాల్, దిలీప్, ఎలీషా, ప్రసాద్, రోహిత్, సామ్సన్, చంద్రమ్మ, సంతోష్, తిప్పన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పంచాయతీ పోరు

### సహకార సంఘాల ఎన్నికలకు సమాయత్తం

**సంగారెడ్డి బ్యూరో డిసెంబర్ 21, ప్రభాతవార్త:**గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసింది. కొత్త పాలకవర్గాలు ఏర్పడ్డాయి. ఈ 22న కొత్త పాలకవర్గాలు కొలువుదీరనున్నాయి. బీసీల 42 శాతం రిజర్వేషన్ల సమస్య కోర్టు తీర్పు తర్వాతే మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలకు, డిసిసిబి లకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తమవుతుంది. ఈ క్రమంలోనే డిసిసిబి, పిఎసిఎస్ పాలకవర్గాలను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పిఎసిఎస్ లకు,పర్సన్ ఇన్చార్జులుగా సంఘాల్లో పనిచేస్తున్న సీఈవోలు, డిసిసిబి లకు జిల్లా కలెక్టర్లను పర్సన్ ఇన్చార్జిగా నియమిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. 2020 ఫిబ్రవరిలో డిసిసిబి ప్రాథమిక వ్యవసాయ వరవతి సహకార సంఘాలకు ఎన్నికలు జరిగాయి. 2024 ఫిబ్రవరిలో పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. కానీ ప్రభుత్వం మాత్రం పదవీ కాలాన్ని పొడిగించింది . రెండు పర్యాయాలు పదవీ కాలాన్ని పొడిగించి చివరకు ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతుంది. ఆరు మాసాలు ఒకసారి మరో ఆరు మాసాలు మరోసారి రెండు పర్యాయాలు పదవీ కాలాన్ని ప్రభుత్వము పెంచుతూ వచ్చింది. ఈనెల 19న పాలకవర్గాలను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో పాలక వర్గాల రద్దు అమల్లోకి వచ్చింది. ఉమ్మడి మెదక్ జిల్లాలో 85 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. సిద్దిపేట జిల్లాలో 21, మెదక్ జిల్లాలో 27 సంగారెడ్డి జిల్లాలో 37 సహకార సంఘాలు ఉండగా, ఒక డీసీసీబీ ఉన్నాయి. సహకార సంఘాల రద్దుకు సంబంధించి జీవో నెంబర్ 597 ను ప్రభుత్వము విడుదల చేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార రుణ సంఘాలు పెద్ద పరిమాణ సహకారసంఘాలు రైతు సేవసహకార సంఘాలకు ఈ ఉత్తర్వులు వర్తించనున్నాయి. పర్సన్ ఇన్చార్జీలు ఎన్నికలు జరిగి కొత్త పాలకవర్గాలు ఏర్పడేంత వరకు కొనసాగనున్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణ పూర్తయిన తర్వాత ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు సహకార సంఘాల కమిషనర్ రిజిస్ట్రార్ కు ఆదేశాలు జారీ చేశారు. సహకార సంఘాలలో సభ్యత్వం ఉన్న రైతులు మాత్రమే ఓటు వేసే అవకాశం ఉంటుంది. జిల్లాకు ఒక డిసిసిబి ఉంటుంది. ప్రస్తుతం ఉమ్మడి మెదక్ జిల్లాకు ఒక డిసిసిబి మాత్రమే ఉంది కొత్తగా ఎన్నికల నిర్వహించే నేపథ్యంలో జిల్లాకు ఒక డిసిసిబి ఏర్పాటు కానుంది. సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించిన తర్వాత కోర్టు తీర్పు ప్రకారం మండల పరిషత్ జిల్లా పరిషత్ ఎన్నికలు ప్రభుత్వము నిర్వహించే యోచనలో ఉందిని తెలుస్తోంది. మున్సిపాలిటీలుఎన్నికలుకూడా నిర్వహించాల్సి ఉంటుంది

## ఆలయ ప్రాంగణ పరిసరాలు పరిశుభ్రం..

**నర్సాపూర్, డిసెంబర్ 21 ప్రభాతవార్త :**
ఆలయ నిర్మాణ దాత, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు వాల్ దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో గొల్లపల్లి లోని శ్రీ కేతకి బ్రహ్మారాంబికాసహిత మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణమంతా పరిశుభ్రం చేశారు. ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ గొల్లపల్లి లో వెలిసిన శ్రీ కేతకి భ్రమరాంబికా సహిత మల్లికార్జున స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఈ ఆలయ ప్రాంగణం అంతా పరిశుభ్రం చేయించినట్లు తెలిపారు. గ్రామస్తుల సహకారంతో ఆలయం చుట్టూ ఉన్న చెత్తాచెదారాలను పిచ్చి మొక్కలను జెసిబి లతో తొలగించినట్లు తెలిపారు. ఈ ఆలయ బ్రహ్మోత్సవాల త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆలయ ప్రాంగణమంతా పరిశుభ్రం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా గొల్లపల్లి గ్రామ మెయిన్ రోడ్డులో గల బోర్ చెడిపోవడంతో అట్టి బోర్న్ కూడా బాగు చేయించామని తెలిపారు. ఈ బోర్ బాగు చేయించడంతో గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం కలిగిందని బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్ దాస్ రాధా మల్లేష్ గౌడ్ తెలిపారు.

## గుండెపోటుతో 102 సంవత్సరాల వ్యక్తి మృతి

నిజాంపేట్ ప్రభాతస్థానిక సంస్థ ఎన్నికల్లో వీల్ చైర్ పై వచ్చి ఓటు వేసిన అందర్నీ ఆశ్చర్యపరిచినారు పోచయ్య 102 సంవత్సరాలు ఎన్నికలు తన ఓటు హక్కును వినియోగించుకున్న పోచయ్య ఎన్నికల అధికారి కృష్ణమూర్తి ప్రత్యేక అభినందించాడు, ఓటు వేసి విలువ చాటుకు చెపుతున్న ఆయన అభినద,పొందిన పోచయ్య మృతి పట్ల గ్రామస్తుల గుర్తు చేస్తున్నారు ,దుఃఖ వ్యక్తం చేశారు.

# భవిష్యత్ మనదే ..అందరూ ధైర్యంగా ఉండాలి

### మెదక్ ఎంపిరఘునందన్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
ఇటీవలజరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌లుగా,ఉప సర్పంచ్‌లు ఎన్నికైన బిజెపి ప్రజాప్రతినిధులు నీతి,నిజాయితీకి మారు పేరుగా పని చేసి గ్రామాల్లో ప్రజల మన్ననలు పొందాలని మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు సూచించారు. జిల్లా కేంద్రంలోని కొండా మల్లయ్య గార్డెన్‌లో ఆదివారం బిజెపి జిల్లాశాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు,వార్డు సభ్యుల ఆత్మీయ సన్మాన సభనిర్వహించారు.ఈసందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఎవరూ ఊహించని రీతిలో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లుగా బిజెపి బలపర్చిన అభ్యర్థులు విజయం సాధించారని తెలిపారు. బిజెపి పట్టణ పార్టీ కాదు గ్రామాల్లో కూడా గెలుస్తుందని పంచాయతీ ఎన్నికలు నిరూపించాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని భవిష్యత్ మనదే అందరూ ధైర్యంగా ఉండాలన్నారు. ఓటమే విజయం వైపు అడుగులు వేయిస్తుందన్నారు. త్వరలో జరబోయే ఎంపిటిసి, జడ్పీటిసి, మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి జిల్లా పరిషత్‌పై, మున్సిపాలిటీలలో కాషాయపు జెండాను ఎగరవేద్దామని పిలుపునిచ్చారు.జిల్లాలో బిఆర్ఎస్ దుకాణం బంద్ చేసే వరకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా ముందుకు సాగాలన్నారు. బిజెపిలో నూటికి నూరు శాతం క్రమశిక్షణ గల కార్యకర్తలే ఉన్నారని తెలిపారు. గ్రామ పంచాయతీలకు ఢిల్లీ నుంచి నేరుగా నిధులు ఇస్తున్న ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చిన తర్వాత పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్స్ ఇవ్వలేని స్థితిలో ఉందన్నారు. ఎమ్మెల్యేలకు రావాల్సినరూ.5 కోట్ల నిధులను సైతం కాంగ్రెస్ సర్కార్ నిలిపివేసిందన్నారు. మహాత్మాగాంధీ



ఆత్మీయ సన్మానసభలో మాట్లాడుతున్న ఎంపి రఘునందన్‌రావు

కలలను కాంగ్రెస్ పట్టించుకోలేదని గాంధీ కలలను బిజెపి నిజం చేసి చూపిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కి గాంధీపై ప్రేమలేదని ఆయన పేరు నిలబెట్టే పని ఏనాడు చేయలేదన్నారు. నీకు ఎంత నాకు ఎంత అనే పనే కాంగ్రెస్ నాయకుల లక్ష్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నంత కాలం 120 పథకాలకు నెహ్రూ, ఇందిరాగాంధీ రాజీవ్‌గాంధీ పేర్లు పెట్టారే తప్ప మహాత్మాగాంధీ పేరు దేనికి పెట్టారని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో మోడీ ప్రభుత్వం 33 శాతం మహిళ రిజర్వేషన్ బిల్లు తెస్తుందని పేర్కొన్నారు. త్వరలోనే బిజెపికి నితిన్ నబిన్ జాతీయ అధ్యక్షులుకాబోతున్నారని తెలిపారు. సిద్దిపేటలో ఎమ్మెల్యే ప్రజాస్వామ్య స్ఫూర్తిగా విరుద్ధంగా పని చేస్తున్నారని ఆది మానుకోవాలన్నారు.బిజెపి జిల్లా అధ్యక్షులు బైరిశంకర్‌ముదిరాజ్,తుంగ కనకయ్య, నూతన సర్పంచ్‌లుగా, ఉప సర్పంచ్‌లుగా గెలుపొందిన వారు తదితరులు మాట్లాడారు. ఆత్మీయ సభలో పార్టీ నాయకులు వంగ రాంచంద్రారెడ్డి, విభీషణ్‌రెడ్డి, చింత సంతోష్, బాలేష్‌గౌడ్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న అత్తెల్లి శ్రీనివాస్, మాధవి దంపతులు

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 21 (ప్రభాతవార్త):**గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో స్థానిక మాజీ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ మాధవి దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి వార్డులోని ఇంటింటికి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ప్రజలందరికీ ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలిపారు.రాబోయే ఏడాది అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆకాంక్షించారు. సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని అన్నారు. గతంలో 12వ వార్డు కౌన్సిలర్‌గా పనిచేసిన కాలంలో వార్డు అభివృద్ధికి ఎంతో కృషి చేశానని, పదవిలో ఉన్నాలేకున్నా ప్రజలసేవలో ఎల్లప్పుడూముందుంటానని ఈసందర్భంగా పేర్కొన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో 12వ వార్డును మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.

## సర్పంచ్ నక్కిర్తి గోపాల్‌కు సన్మానం

**గజ్వేల్, డిసెంబరు 21 (ప్రభాతవార్త):**ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గజ్వేల్ మండలం బెజుగామ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా నక్కిర్తి గోపాల్ గెలుపొందడంతో గ్రామ మున్నూరుకాపు సంక్షేమ సంఘం తరపున శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపాల్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధితో పాటు మున్నూరుకాపు సంక్షేమం కోసం పనిచేస్తానని పేర్కొన్నారు. పభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతికుటుంబానికి అందేలా చూస్తానన్నారు. రాజకీయాలకతీతంగా నాకు సహకరించి గ్రామ సర్పంచ్‌గా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్‌గా గెలిస్తే మరింత బాధ్యతలు పెరిగాయని, గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంక్షేమ సంఘం సభ్యుబు బాదె నర్సింలు, పోరెడ్డి శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, నక్కిర్తి శ్యాంకుమార్, నరేష్, నవీన్‌కుమార్, శివకుమార్, సాయి, స్వాతి, నగేష్, కృష్ణ, శ్రీనివాస్, గంధం రాజు, పోరెడ్డి వెంకటేశ్, గొల్లపల్లి విజయకుమార్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి దంపతుల ఆత్మహత్య

**బెజ్జంకి, డిసెంబరు 21. ప్రభాతవార్త:**



అప్పులబాధభరించలేకదంపతులు పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని దాచారం గ్రామానికి చెందిన వడ్లకొండ శ్రీహర్ష(32), రుక్మిణి (25 )లుగత రెండు యేండ్లుగా బెజ్జంకిలో అద్దె ఇంట్లో ఉంటూ బట్టల దుకాణం నిర్వహిస్తూ జీవిస్తున్నారు. బట్టల దుకాణం నిర్వహణకు, కుటుంబ పోషణకు శ్రీహర్ష అప్పులు చేసినట్లు తెలిపారు. అప్పులు ఇచ్చిన వారి నుంచి వేధింపులు రావడంతో మానసికంగా బాధపడుతూ తెల్లవారుజామున అద్దె ఇంట్లో భార్య భర్తలు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడారని తెలిపారు. ఇంటి తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లి చూసే సరికి రుక్మిణి మృతి చెంది ఉందని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న శ్రీహర్షతో పాటు పురుగుల మందు తాగినట్లుగా ఉన్న కూతురు హరిప్రియను సిద్దిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు. శ్రీహర్షను కరీంనగర్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. హరిప్రియ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆత్మహత్యకు ముందు శ్రీహర్ష రాసిన లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, ఎస్ఐ సౌజన్య సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను అడిగి తెలుసుకున్నారు.బాధితుల ఫిర్యాదు మేరకు బెజ్జంకి పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## లోక్ అదాలత్‌లో 536 కేసుల పరిష్కారం

**గజ్వేల్, డిసెంబరు21 ప్రభాతవార్త:**రాజీయే రాజమార్గమని మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ మూల స్వాతిగౌడ్ పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని మున్సిఫ్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా 536 కేసులు పరిష్కరించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జ్ మూల స్వాతిగౌడ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ మన్వీర్‌లు మాట్లాడుతూ రాజీయే రాజమార్గమని చిన్న చిన్న సమస్యలతో కక్షలు పెంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఇటువంటి కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవడం మార్గమన్నారు. లోక్ అదాలత్ ఎంతో ప్రయోజకరమని, లోక్ అదాలత్‌లో వెలువరించిన తీర్పు తుది తీర్పు అన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఉచితంగా న్యాయ సహాయం పొంది సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పారు. క్షణికావేశంలో చిన్న తప్పులు చేసి అనవసరంగా భవిష్యత్తును పాడు చేసుకోవడం జరుగుతుందని, అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్ల చిన్న చిన్న కేసులు సులభంగా పరిష్కరించవచ్చని అన్నారు. పోలీస్, రవాణా,ఇన్సూరెన్స్,బ్యాంకింగ్అధికారులు సహకరించడం ద్వారా అనేకకేసులుసులభంగాపరిష్కారం అవుతాయని అన్నాం ు. లోక్అదాలత్‌నప్రతిఒక్కరూసద్వినియోగం చేసుకోవాల న్నారు. పబ్లిక్ ప్రాసిక్యూట రశంకర్,బార్అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్.పాండరి, న్యాయ వాదులు, మండల్ లీగల్ సర్వీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్ బ్యాట్మింటన్ ఉమ్మడి జిల్లా జట్ల ఎంపిక

**మిరుదొడ్డి, డిసెంబరు 21,ప్రభాతవార్త** :మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 28న మెదక్ జిల్లాజూనియర్అండర్-19జట్లనుఎంపికచేయడం జరుగుతుందని ఉమ్మడి మెదక్‌జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొట్టం భైరయ్య తెలిపారు.ఎంపికకు వచ్చే క్రీడాకారులు ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందినవారై ఉండాలన్నారు. 2006 జనవరి 2తర్వాత జన్మించి ఉండాలన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఆధార్ జిరాక్స్,3పాస్‌పోర్టుసైజ్‌ఫోటోలతో రామచంద్రపురంలోని ఓల్డ్ ఎం అయి జి గ్రౌండ్‌లో సాయంత్రం 3 గంటలకు రిపోర్టు చేయాలన్నారు. ఎంపిక చేయబడిన జూనియర్ జట్లు జనవరి 10.11వ తేదీలో జరిగే రాష్ట్ర స్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్‌లో పాల్గొంటారని వివరించారు.

## లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా జడ్జి రమాదేవి

**సిద్దిపేట రూరల్, డిసెంబరు 21,ప్రభాతవార్త** :సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ప్రతి 3 నెలలకు ఒకసారి లోక్ అదాలత్ నిర్వహించి పరిష్కరించ తగిన కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా జడ్జి రమాదేవి అన్నారు. జిల్లా కేంద్రంలోని కోర్టులో జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించి కుటుంబ గొడవలు చెక్ బౌన్స్,ప్రమాద,బీమా తదితర కేసులలో రాజీమార్గం ద్వారా పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి రమాదేవి న్యాయ సేవాసాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, జడ్జిలు, న్యాయవాదులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి లోక్ అదాలత్‌ను ప్రారంభించారు. అనంతరం జిల్లా జడ్జి రమాదేవి మాట్లాడుతూ ఈ యేడు ఇది చివరి లోక్ అదాలత్ కార్యక్రమన్నారు. జిల్లా వ్యాప్తంగా 14583 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిలో 1557 కేసులను గుర్తించి 828 కేసులకు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. ఆయా కేసుల పరిష్కారానికి, నష్టపరిహారం త్వరగా పొందేందుకు లోక్ అదాలత్ కార్యక్రమం చక్కని అవకాశమని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకు ముందు దివంగత దేశ మాజీ ప్రధాని భారతరత్న పివి నరసింహారావు జయంతిని పురస్కరించుకొని పివి నరసింహారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోర్టు అవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. లోక్ అదాలత్‌లో 2420 క్రిమినల్ కేసులు, 45 సివిల్ కేసులు, 16 మోటారు ప్రమాద కేసులలో రూ.1,34,75.000 పరిష్కరించారు. 67 బ్యాంకు పిఎల్‌సి కేసులలో రూ.26,97,267 పరిష్కరించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు వి.తరణి, ఎ.కాంతరావు, బార్ అసోసియేషన్ కార్యదర్శితాటికొండరమేష్,సీనియర్,జూనియర్ న్యాయవాదులు, న్యాయసేవా సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న ఆలయంలో ముక్కోటి ఏకాదశికి విస్తృత ఏర్పాట్లు

**గజ్వేల్, డిసెంబరు 21 (ప్రభాతవార్త):**
గజ్వేల్ పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాస పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ధనుర్మాసం ప్రారంభమైన నాటి నుండి ప్రతిరోజు తెల్లవారుజామునే స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, పల్లకిసేవ నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తున్నారు. ఆదివారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు, ఆలయ అధ్యక్షుడు కైలాస లక్ష్మణ్‌లు మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం, భక్తుల క్షేమం కోసం 30రోజుల పాటు ధనుర్మాస వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నామన్నారు. వచ్చే ముక్కోటి ఏకాదశి సందర్భంగా లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి కమాన్ నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. కమాన్ నిర్మాణం కోసం దాతలు, భక్తులు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో



విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న నరోత్తం

## చిన్నారులకు పోలియోచుక్కలు వేసిన నరోత్తం

జహీరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని నరోత్తం తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు డాక్టర్ శేషు బాబు, డాక్టర్ రాజ్‌కుమార్, సంగ్రామ్ పాటిల్, నాగభూషణం, చిద్రి రమేష్, సంగమేశ్వర్, సిద్ధన్న, నోహెల్, జి లక్ష్మయ్య, బి రాజయ్య, లాల్‌రెడ్డి, రఘునందన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, బి శ్రీనివాస్‌రెడ్డి, యస్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉపాధ్యాయిని ఆర్థిక సాయం

**సిర్గాపూర్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** కష్టాల కడలిలో ఉన్న విద్యార్థుల కుటుంబానికి ఆ ఉపాధ్యాయురాలు ఆర్థిక సహాయం అందించి ఆసరాగా నలిచారు. మండల పరిధిలోని వాసర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందుకుంటున్న 4గురు విద్యార్థుల తండ్రి ప్రకాష్ ఇటీవల మృతి చెందడంతో ఆపదలో కూరుకుపోయిన కుటుంబానికి ఉపాధ్యాయురాలు స్వరూప ఆదివారం విద్యార్థుల నివాసానికి చేరుకుని నిత్యావసర వస్తువులు అందచేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

## మార్కెటింగ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పోరేటర్ సింధు



సమృద్ధి డిజిటల్ మార్కెటింగ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పోరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, డిసెంబరు 21, ప్రభాతవార్త:** భారతీ నగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి సొసైటీ కార్యాలయంతో ఆదివారం డిజిటల్ మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమృద్ధి డిజిటల్ మార్కెటింగ్ క్యాక్రమాన్ని కార్పోరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్‌రెడ్డి ప్రారంభించారు. మహిళలచే తయారైన వివిధ ఉత్పత్తులను పరిశీలించి మహిళల పనితీరును కార్పోరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి ప్రశంసించారు. మహిళా సాధికారతకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంటారని గుర్తు చేశారు. ప్రభుత్వం అందించే పథకాలపై మహిళలు అవగాహన పెంచుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిజిటల్‌మహిళా సంఘం అధ్యక్షులు రమా శ్రీనివాస్, కార్యదర్శి సీతా లక్ష్మి, కోశాధికారి అనిత, ఎం గ్రోత్ ఎగ్జిక్యూటీవ్ అధికారి వాసంతి చందా, శిక్షణ అధికారి సిరిగిరెడ్డి సుజిత, బిఆర్ఎస్ మహిళా నేతలు రాణి యాదవ్, శ్రీలత, స్వరూప,బేబీ,లక్ష్మి,స్వర్ణలత పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి బిజెపి సర్కార్ కుట్రలు చేస్తుంది

**సిద్దిపేట, ప్రభాతవార్తప్రతినిధి:**గాంధీజీ ఆశయాలు,ఆయన పేరుతో అమలవుతున్న ఉపాధి హామీ పథకం విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట అంక్షారెడ్డి అన్నారు. ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరు తొలగింపుకు వ్యతిరేకంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం అక్కడే బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రంలోని బిజెపి సర్కార్ కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. కేంద్రం చేసే కుట్రలను కాంగ్రెస్ పార్టీ అడ్డుకొని తీరుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి,టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, జిల్లా ఆర్టీఎ సభ్యులు, డిసిసి ఓబిసి సెల్ చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు సొప్పదండి చంద్రశేఖర్, తాడూరి శ్రీనివాస్‌గౌడ్, సోమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన మల్లన్న ఆలయం



**కొమురవెల్లి, డిసెంబరు 21, ప్రభాతవార్త** :మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయం ఆదివారం భక్తులు భారీగా తరలిరావడంతో కిటకిటలాడింది. తెల్లవారుజామున నుంచే భక్తులు స్వామివారికి అభిషేకాలు, పట్నాలు, కళ్యాణం, బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలోని అక్క ఎల్లమ్మను దర్శనం చేసుకొని బోనాలు సమర్పించి పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు తగు ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లు, తాగునీరు, ప్రసాదపంపిణీవంటి సౌకర్యాలనుఅందుబాటులోఉంచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జగరకుండ పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో ఆలయ ఈవో టంకశాల వెంకటేష్, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, ప్రధాన అర్చకులుమహాదేవుని మల్లికార్జున్, చేర్యాల సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేష్, సూపరింటెండెంట్ నీల శేఖర్, ఆలయ సిబ్బంది, ఒగ్గు పూజారులు ు పాల్గొన్నారు.

## గోపా జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**సిద్దిపేటఅర్బన్, డిసెంబరు21, ప్రభాతవార్త** :గౌడ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(గోపా)జిల్లానూతన కార్యవర్గాన్ని పట్టణంలోని తాడూరి బాలగౌడ్ ఫంక్షన్‌హాల్‌లోఆదివారంనిర్వహించినసమావేశంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగాబుర్రతిరుపతిగౌడ్,ప్రధానకార్యదర్శిగాపల్లెవంశీకృష్ణ గౌడ్, కోశాధికారిగా నేరుళ్ల కృష్ణమూర్తిగౌడ్, ఉపాధ్యక్షులుగా అంబాల ఐలయ్యగౌడ్,బోడిగే సురేందర్‌గౌడ్, దూలంనరసింహులుగౌడ్,పలె శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ జి.వైకుంఠంగౌడ్, అంబాల వెంకటేష్‌గౌడ్, తాళ్ల అనూషగౌడ్‌లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్నగౌడ్, ప్రధాన కార్యదర్శి జీవి శ్రీనివాస్‌గౌడ్,ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఎల్మకంటి వీరయ్యగౌడ్, సాయివేణుగౌడ్‌లు మాట్లాడుతూ జిల్లా నూతన కమిటీ ఆదర్శంగా నిలువాలన్నారు. ఈనెల 26న హైదారాబాద్‌లో నిర్వహించనున్న గోపా స్వర్ణోత్సవ సంబరాలకు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో హాజరు కావాలన్నారు.

## గోశాల వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

పటాన్ చెరు: డిసెంబర్ 21, ప్రభాత వార్త గోవుల సంరక్షణ కోసం బీరంగూడ గోశాల చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం నిర్వహించిన గోశాల 15వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోవులకు ప్రసాదాలు తినిపించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్ప నగేష్, అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహాగౌడ్, గోశాల నిర్వాహకులు దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.